




# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

ఆదివారం | 19 | నవంబర్ | 2023 | పేజీలు : 13


## భట్టి విక్రమార్క గెలుపు

# రాష్ట్రానికి ఎంతో అవసరం

- ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షులు రుద్రరాజు
- ముదిగొండలో సంఘీభావం, ప్రచారం

**ముదిగొండ, నవంబర్ 18(మనం న్యూస్):** ఈ ఎన్నికల్లో భట్టి విక్రమార్క గెలవడం తెలంగాణకు ఎంతో అవసరమని రాహుల్ గాంధీ తనకు చెప్పడంతో ప్రచారానికి వచ్చానని ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షులు రుద్రరాజు పేర్కొన్నారు. శనివారం ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం, ఖానాపురం, పండ్రేగి పల్లి, కోదండరాంపురం, ముత్తారం, వనం వారి కృష్ణాపురం, కమలాపురం, అయ్యగారి పల్లి, అమ్మపేట, వల్లపురం గ్రామాల్లో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు మద్దతుగా ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షులు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మశ్రీ, విజయవాడ సిటీ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు తదితర ఏపీ కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఖానాపురంలో సంఘీభావం తెలిపారు. అంతా భట్టి విక్రమార్కతో కలిసి ప్రచారం నిర్వహించి హస్తం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఖానాపురంలో జరిగిన ప్రచార సభలో రుద్రరాజు మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా, ప్రజల గొంతుకగా భట్టి విక్రమార్క అసెంబ్లీలో కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజా సమస్యలపై



గడగడలాడించారని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో భట్టి విక్రమార్క ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు చేసిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ప్రజల గుండె చప్పుడు విని, వారి సామాజిక స్థితిగతులు తెలుసుకొని రాహుల్ గాంధీకి వివరించగా ప్రకటించినవే ఆరు గ్యారెంటీలు, కాంగ్రెస్ మేనిఫెస్టో అని వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కావాల్సిన అన్ని అంశాలను కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందు పరచడాని భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ప్రజల నుంచి వచ్చిన స్పందనే అన్నారు. ఛత్తీస్గఢ్ హిమాచల్



# బెస్టాఫ్ లక్ టీమిండియా

వరల్డ్ కప్ ఫైనల్‌కు దూసుకెళ్లిన టీమిండియా ఈ రోజు జరిగే మ్యాచ్‌లో గెలుపొంది కప్ సాధించాలని జిల్లా ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. లీగ్ మ్యాచ్‌లో విజయదుందుభి మోగించిన భారత్ సెమీ ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను మట్టికరిపించినట్లుగానే పైనల్‌లో ఆస్ట్రేలియాను చిత్తుచిత్తుగా ఓడించి క్రికెట్ ప్రపంచంలో రారాజుగా వెలుగొందాలని ఆకాంక్షించారు. మనం కూడా టీమిండియా సభ్యులకు బెస్టాఫ్ లక్ చెప్పేద్దాం....

**- ఖమ్మం, మనం న్యూస్**

# పినపాక అభివృద్ధి ప్రధాత 'రేగా'



- సాధారణ ఎన్నికల్లో రేగా గెలుపు కు ప్రజల రెడ్ కార్పెట్
- పులుసుబొంత ప్రాజెక్ట్‌తో సస్యశ్యామలం కానున్న 2 వేల ఎకరాలు
- రేగా మార్కు రాజకీయంతో ప్రత్యర్థుల గుండెల్లో భయం
- ఇచ్చిన హామీలు నెరవేర్చిన కృషివలుడు రేగా కాంతారావు

మణుగూరు, నవంబర్ 18 (మనం న్యూస్) : మారుమూల గిరిజన ప్రాంతమైన కరకగూడెం మండల పరిధిలోని ఓ చిన్న కుగ్రామంలో పుట్టి ఎన్నో ఏళ్ళుగా వివక్షతకు గురైన ఏజెన్సీప్రాంతాన్ని, ఆదివాసీల జీవితాలను సమూలంగా మార్చాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి అడుగులు వేసాడు ఓ గిరిజన వ్యాయామ ఉపాధ్యాయుడు. అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రజల్లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుని ఆదివాసీల అభివృద్ధికై పరితపిస్తూ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా చేసుకుని ఎన్నో ఒడిదుడుకులు, ఒత్తిడిలకు గురయ్యాడు. మొక్కవోని ధైర్యంతో వాటిని సాధించే దిశగా వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. ఆయన ప్రభుత్వ విప్, పినపాక ఎంఎల్ఏ రేగా కాంతారావు.

నియోజకవర్గాన్ని ప్రగతి పథాన నడిపిస్తున్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావును మరోసారి ఆశీర్వదిస్తే పినపాక సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని ప్రజలు ఆశ పడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని రేగా కాంతారావు అన్నారు. మనంతో ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడం కోసం రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, గృహలక్ష్మి, కెసిఆర్ కిట్టు, దళిత బంధు, బీసీ బంధు వంటి సంక్షేమ పథకాలను అమలు చేయడం



జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ మ్యానిఫెస్టో పేద, మధ్య తరగతి ప్రజల ఆకాంక్షల మేరకు రూపొందించడం జరిగిందన్నారు. కేసీఆర్ బీమా పథకం చారిత్మాత్మకమైన పథకం అన్నారు. సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా మహిళలకు భరోసా, అన్నపూర్ణ ద్వారా పేదలందరికీ సన్న బియ్యం, ఆరోగ్య రక్ష ద్వారా పేదలందరికీ నాణ్యమైన వైద్యం అందిస్తామని తెలిపారు. ఈ దివ్యాంగులకు పింఛన్లు 4 వేల నుండి దశలవారీగా 6 వేలు,

# కార్మికుల హక్కుల పక్షపాతి యర్రా.శ్రీకాంత్ కి ఓటేసి గెలిపించండి

**–సి.ఐ.టి.యు ఆలిండియా ఉపాధ్యక్షుడు యం.సాయిబాబా పిలుపు**
**–ఒక అవకాశం ఇవ్వండి,కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో పోరాడుతా**
**–సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్**



**ఖమ్మం, నవంబర్ 18(మనం న్యూస్):** కార్మికుల హక్కుల పక్షపాతి యర్రా.శ్రీకాంత్ కి ఓటేసి గెలిపించాలని సి.ఐ.టి.యు ఆలిండియా ఉపాధ్యక్షుడు యం.సాయిబాబా పిలుపునిచ్చారు.ఒక అవకాశం ఇవ్వండి,కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో పోరాడుతా అన్ని సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ తెలిపారు.నిత్యం కార్మికుల సమస్యపై పోరాడే సీపీఎం నీ గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న.నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ విజయాన్ని కాంక్షిస్తూ స్థానిక ఖమ్మం త్రి టౌన్ లో సాయి కోల్ స్టోరేజ్ లో సీపీఎం త్రి టౌన్ కమిటీ అధ్వర్యంలో సీపీఎం త్రి టౌన్ కార్యదర్శి భూక్యా.శ్రీను అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది.ఈ సభకుసి.ఐ.టి.యు ఆలిండియా ఉపాధ్యక్షుడు యం.సాయిబాబా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఖమ్మంలో రెండు కార్పొరేట్ శక్తులు ఎన్నికలలో డబ్బుతో గెలవాలని చూస్తున్నారని,వారు ఎప్పుడైన కార్మికుల,ప్రజా సమస్యలపై పోరాడేరా అన్ని ప్రజలు ఆలోచించి నిత్యం ప్రజల కోసం కార్మికుల, ప్రజల కోసం పనిచేస్తున్న సీపీఎం పార్టీకి,యర్రా.శ్రీకాంత్ కి ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు.సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ మాట్లాడుతు నేను సామాన్యుడిని అన్ని గత 35 సంవత్సరాలుగా కార్మిక ఉద్యమంలో వారి సమస్యలపై పోరాడుతూ,ఎప్పుడు ఎవరికి ఏ సమస్య వచ్చినా నేను మీకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు.గత నలభై ఐదు సంవత్సరాల నుంచి సిపిఎం పార్టీలో ఉంటూనే అనేక పోరాటాలు ప్రజల సమస్యల కోసం కృషి చేశానని, అనేక నిర్బంధాలు,కేసులను సైతం ఎదుర్కొని పనిచేస్తున్నానని ఆయన తెలిపారు.అందుకనే ఈ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్నానని,నన్ను గెలిపిస్తే అసెంబ్లీ వేదికగా కార్మికుల,ప్రజా సమస్యలపై అసెంబ్లీలో పోరాడుతానని,కావున మీరందరూ నాకు ఓట్లు వేసి గెలిపించలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్, సీపీఎం జిల్లా నాయకులు యర్రా.శ్రీనివాసరావు,బండారు.రమేష్, తుడుం.ప్రవీణ్, త్రి టౌన్ నాయకులు వాజినేపల్లి.శ్రీనివాసరావు,బండారు.యాకయ్య,35 వా డివిజన్ కార్పొరేటర్ వేల్లంపల్లి.వెంకట్రావు, బండారు.వీరబాబు, ఎత్తిపాక.నాగ సులోచన, మహమ్మద్.ఖాసిం, శీలం.వీరబాబు, షేక్.మస్తాన్, బి.చౌదరి, అలివేలు, భూక్య.సుభద్ర, రంగు.హనుమంతచారి, సోమవపూ సుధీర్,సారంగి.పాపారావు, చీకటిమల.శ్రీను, గబ్బెటి.పుల్లయ్య ,వేల్పుల. నాగేశ్వరావు, కందుల.శ్రీధర్,పాశం.సత్యనారాయణ,నాయిని నరసింహారావు, హెచ్.పీరయ్య, మేకల.మల్లికార్జున్, పాశం.సైదమ్మ, షేక్.అమీనా ,బండారు.సునీత, నల్లమాస.వీరస్వామి, అక్కెనపల్లి. లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు

# పినపాక అభివృద్ధి ప్రధాత రేగా



**(మొదటి పేజీ తరువాయి)**

ఆసరా పెన్షన్ 2 వేల నుండి 5 వేల రూపాయల కు పెరుగుతుందన్నారు. పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. పినపాక. నియోజకవర్గాన్ని వందల కోట్ల రూపాయలతో అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అనేక సమస్య లకు శాశ్వత పరిష్కారం చూపినట్లు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల కళ్ళ ముందు కనపడుతున్నాయన్నారు.

**వంద పడకల ఆసుపత్రి నియోజకవర్గ ప్రజలకు ఒక వరం**

పూర్తి ఏజన్సీ గ్రామాలు రెక్కాడితే డొక్కాడని కుటుంబాలు, అరకొరగా ఉండే ప్రభుత్వ వైద్య సేవలు ఏదైన ప్రమాదం జరిగితే ఎక్కడికి వెళ్లి మెరుగైన చికిత్స చేయించుకోవాలో తెలియని అమాయక గిరిజనులు. వెరసి రెప్పపాటులో జరుగుతున్న ప్రమాదాలు, విషకీటకాల బారిన పడి సరైన సమయంలో శస్త్రచికిత్స, మెరుగైన వైద్యసేవలు అందక ఆత్మీయులను కోల్పోయేవారు. నిరుపేదలకు, ఏజన్సీలోని మారుమూల గ్రామాలకు అందని ద్రాక్షగా మారిన ప్రభుత్వ వైద్యాన్ని చేరువ చేసేందుకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు చేస్తున్న కృషి ఫలించింది. ఒకప్పుడు నిర్లక్ష్యానికి గురై పశువుల కొట్టంలా మారి సమస్యల వలయంలో చిక్కుకున్న 100 పడకల ఆస్పత్రి నేడు సకల హంగులు, వసతులు కల్పించుకుని నిత్యం వివిధ ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు అన్ని వైద్య సేవలందిస్తున్నది. సాధారణ వైద్యానికి నోచుకోలేని పినపాక నియోజకవర్గ ప్రజలు కార్పొరేట్ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఇప్పటికే ప్రధాన ఆరోగ్య సమస్యలకు సంబంధించిన వైద్యులు 24 గంటలు వైద్య సేవలందిస్తున్నారు. ఇటీవల వచ్చిన రూ.78 లక్షల విలువైన ఆపరేషన్ థియేటర్ సామగ్రి, ఫర్నిచర్ విడుదల కాగా, అది బిగించే పనిలో సిబ్బంది నిమగ్నమయ్యారు. త్వరలో డయాలసిస్ అందుబాటులోకి రానుండటంతో ఏజన్సీ వాసులు, వివిధ కారణాలతో ప్రైవేట్ ఆస్పత్రుల చుట్టూ తిరిగి విసిగివేసారిన ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే సరైన సమయంలో వైద్య సేవలు అందక పరమపదించిన సంఘటనలు కోకొల్లలు. మరణించిన వారికి పోస్టుమార్టం చేయించాలన్నా బూర్గంపహాడ్, భద్రాచలం ఆస్పత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి. ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి నిలువు దోపిడీకి గురవుతున్న అమాయకుల, సరైన సమయంలో వైద్యం అందక ప్రజలు పడుతున్న ఇబ్బందులపై దృష్టి సారించారు.

**మణుగూరును పర్యాటకపరంగా అభివృద్ధి చేయడమే లక్ష్యం**

పినపాక నియోజకవర్గం మండల కేంద్రమైన మణుగూరును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రేగా కాంతారావు చర్యలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల్లో గెలిచిన వెంటనే సీతమ్మ సాగర్ ప్రాజెక్టు ద్వారా వచ్చే రిటర్న్ వాటర్ వలన బోటింగ్ ఏర్పాటు చేయడం, ఇంకా మణుగూరు వెన్నెల జలపాతం ను 365 రోజులు నీరు ఉండే విధంగా బోర్ల ద్వారా వాటర్ రీసైక్లింగ్ చేయడం, రథం గుట్ట చుట్టూ రోడ్డు మార్గం ఏర్పాటు చేసి గుట్టపైన రిసార్ట్స్ ఏర్పాటు చేస్తూ గుట్టమీద ఉండి చూస్తే నలువైపులా అందంగా కనపడే విధంగా తీర్చిదిద్దుతానని ఆయన పేర్కొనడం గమనార్హం.

# అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తా..

## భద్రాచలం బిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు



**భద్రాచలం, నవంబర్ 19(మనం న్యూస్):** ఒక్క అవకాశం ఇస్తే భద్రాచలం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి నడిపిస్తానని భద్రాచలం బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనకు ఒక్కసారి అవకాశం కల్పిస్తే భద్రాచలం నియోజకవర్గాన్ని కెసిఆర్ ఆశీస్సులతో అభివృద్ధి చేస్తానని అన్నారు. డంపింగ్ యార్డ్ సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఈ సందర్భంగా శాసన సభ అభ్యర్థి తెల్లం వెంకట్రావు గెలుపును ఆకాంక్షిస్తూ పలువురు ఎన్నారైలు మద్దతు తెలిపారు. బీఆర్ఎస్ యుఎస్ఏ విభాగం ఆధ్వర్యంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో భద్రాచలం శాసనసభ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు గెలుపుకు సహకరించాలని, భద్రాచల ప్రాంత అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతో సాధ్యమన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తనకు మద్దతు తెలిపిన ఎన్నారైలకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ప్రతిపక్షాలు గెలవడం వల్లే భద్రాచలం అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. ప్రజలంతా వివేకంతో రాబోయే ఎన్నికల్లో ఓటు వేయాలని కోరారు. భద్రాద్రి ఆలయం అభివృద్ధి కి బీఆర్ఎస్ కట్టుబడి ఉందని తెలిపారు. ఆదివారం భద్రాచలం పట్టణంలో కేటీఆర్ పర్యటన సందర్భంగా పలు కీలక విషయాలపై ప్రకటన చేయబోతున్నారని ఆయన స్పష్టం చేశారు. భద్రాచలం పట్టణంలో ఇంటింటికి తాగునీటిని అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే అని, అంతర్గత రహదారుల నిర్మాణం మొదలు అనేక మౌలిక వసతులు కల్పించిన కేసిఆర్ నాయకత్వం బీఆర్ఎస్ పార్టీ ఓటు వేసి మూడవ సారి కేసిఆర్ నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అరికెల్ల తిరుపతి, రమాకాంత్,రజినీకాంత్, నవాబు,రాజీవ్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# భట్టి విక్రమార్క గెలుపు

(మొదటి పేజీ తరువాయి)

ప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రకటించిన హామీలను అమలు చేయించిన ఘనత రాహుల్ గాంధీకీ దక్కిందన్నారు. తెలంగాణలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, డిక్లరేషన్లు, మేనిఫెస్టో అంశాలు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాహుల్ గాంధీ అమలు చేయిస్తారని చెప్పారు. యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ, ప్రధాని మన్మోహన్ నేతృత్వంలో ఉమ్మడి రాష్ట్రంలో 72 వేల కోట్ల రైతు రుణాలు రద్దు చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్తు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని వత్తిడిలు చేసిన గత మూడు పర్యాయలుగా భట్టి విక్రమార్క వెంట ఉన్నందుకు మధిర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. గాంధీ, నెహ్రూ కుటుంబానికి సన్నిహితులు, జాతీయస్థాయిలో పలుకుబడి కలిగిన విక్రమార్క రానున్న కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో కీలకపాత్ర కానున్నారని వెల్లడించారు. ఉన్నత చదువులు చదువుకొని ప్రజాసేవకే అంకితమై 2007 నుంచి ఇప్పటివరకు మధిరను అభివృద్ధి చేస్తున్న భట్టి విక్రమార్కను గెలిపించుకుంటే నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రాబోతుందని, బిఆర్ఎస్ వేధింపులకు కాంగ్రెస్ కార్యకర్తలు భయపడవద్దని ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలు 20 రోజులు కష్టపడితే భట్టి విక్రమార్క మీ పెద్దకొడుకు లాగా ఐదు సంవత్సరాలు మీకోసం పనిచేస్తారని చెప్పారు.

**బిఆర్ఎస్ ను కాళేశ్వరం లో ముంచుదాం, దంచుదాం, దించుదాం : భట్టి**

ప్రజా సంపదను లూటీ చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాలేశ్వరంలో ముంచుదాం, దంచుదాం, దించుదామని సునామీల ప్రజల తిరుగుబాటు మొదలైందని, కేసీఆర్ ప్రభుత్వాన్ని దించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభంజనం వీస్తుందని, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో మధిర నియోజకవర్గం ప్రధాన భూమిక పోషిస్తుందని చెప్పారు. కాలేశ్వరం మిషన్ భగీరథ పథకాల పేరిట రాష్ట్ర ప్రభుత్వం 1. 60 లక్షల కోట్లు దోపిడీ చేసిందని దుయ్యబట్టారు. ప్రజల సంపదను ప్రజలకు పెంచడానికి ఎన్నికల్లో ప్రజల ప్రభుత్వం తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. మతాల పేరిట విద్వేషాలు రెచ్చగొట్టే బిజెపికి బిఆర్ఎస్ మద్దతు ఇస్తున్నదన్నారు. పార్లమెంట్లో బీజేపీ ఏ చట్టం తెచ్చిన బిఆర్ఎస్ మద్దతు ఇవ్వడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజల సంపదను దోచుకుంటున్నాయన్నారు. ప్రధాని మోడీ దేశ సంపదను అక్రమంగా అదానికి కట్టబెట్టిన ఆస్తులను బయటపెట్టిన రాహుల్ పై ప్రధాని మోడీ కక్ష సాధింపు రాజకీయాలు చేస్తున్నాడని మండిపడ్డారు. 12 శాతం రిజర్వేషన్ ఇస్తానని 10 సంవత్సరాల నుంచి ముస్లింలను బిఆర్ఎస్ మోసం చేస్తున్నదని విమర్శించారు. దేశంలో ముస్లిం మైనార్టీలకు అండగా ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చిన దివంగత ప్రధాని ఇందిరాగాంధీని ప్రతి రోజు తలుచుకోవాలన్నారు. జనాభా తమాషా ప్రకారం బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బీసీ సభ్యులను తీసుకొస్తాం జన గణన చేస్తామని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే ఈఎన్నికల్లో ప్రజలు గెలవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభంజనం వీస్తున్నదని, ఖమ్మంలో పదికి పది అసెంబ్లీ స్థానాలు గెలిచి, ఈ జిల్లా కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో కీలకమవ్వాలని అన్నారు

## ధన రాజకీయాలను ఓడించాలి
### సిపిఎంను గెలిపించాలని కార్యకర్తల ప్రచారం



**తిరుమలాయపాలెం, నవంబర్ 18 (మనం న్యూస్):** ధన బలానికి.. జన బలానికి.. మధ్య పోటీ జరుగుతుందని, ధన రాజకీయాలను ఓడించాలని,ఈ ఎన్నికల్లో ఎర్రజెండా ఎగరటం ఖాయమని కాకరవాయి సిపిఎం గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తపల్లి వెంకన్న అన్నారు. తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో సిపిఎం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై మీ విలువైన ఓటు వేసి గెలిపించాలని గడపగడపకు తిరుగుతూ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగిరేకుల నరసయ్య మాట్లాడుతూ..ప్రస్తుత ఎన్నికల్లో బూర్జువా పార్టీలు భారత రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టించేలా, ప్రజాస్వామ్య విలువలను మంట కలిపేలా వ్యవహరిస్తున్నాయని అన్నారు.అసెంబ్లీలో ఏనాడు ప్రజా సమస్యలపై గళమెత్తని వారిని, అవకాశవాదం, డబ్బు మదం, అహంకారంతో రంగులు మార్చే రాజకీయాలను రానున్న ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల వెంకన్న,సతీష్,మధు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో గిరిజన స్వతంత్ర అభ్యర్థుల విస్తృత ప్రచారం



**తిరుమలాయపాలెం, నవంబర్ 18(మనం న్యూస్):** మండల పరిధిలోని గిరిజన పాలేరు అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్థులైన గుగులోత్ సురేష్ నాయక్, వాంకుడోత్ తిరుపతి నాయక్, ఇస్లావత్ రాజేందర్ నాయక్, ఇస్లావత్ ఠాగూర్ నాయక్ లు మండలంలోని ఇస్లావత్ తండా,బచ్చోడుతండ, పైనంపల్లి తండాల్లో విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో గిరిజన ఓట్లు దాదాపు నలభై వేల పై చిలుకు ఉన్నాయని, పాలేరు లో స్థానిక అభ్యర్థుల కోసం మాత్రమే స్థానిక ప్రజలు ఎదురు చూస్తున్నారనీ, కార్పోరేట్ కాంట్రాక్టర్ లకు పాలేరు ప్రజలు తమ ఓట్లను అమ్ముకునే స్థితిలో లేరనీ, ప్రజల సోమ్మును అనుభవిస్తున్న వారు అధికార దాహంతో పాలేరు లో తమ పెత్తనం చూపించాలనీ చూస్తున్నారనీ అలాంటి వారికి పాలేరు ప్రజలు, గిరిజన సహోదరులు వారికి తగిన గుణపాఠం చెబుతారని₹ హెచ్చరించారు. నియోజకవర్గంలో ఉన్న గిరిజన తండాల్లో ఉన్న ప్రజలందరికీ కలిసి జాతి ఐక్యత కోసం పోరాడుతామనీ అన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన



**కారేపల్లి, నవంబర్ 18 (మనం న్యూస్) :** జిల్లా సాధారణ ఎన్నికల పర్యవేక్షకుడు కానారాం శనివారం మండలంలో పర్యటించి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మండల పరిధిలోని సింగరేణి, భాగ్యనగర్ తండా, పోలంపల్లి, ఉసిరికాయలపల్లి, గాదెపాడు, మాణిక్యారం, ఎర్రబోడు, సీతారాంపురం గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లను సందర్శించి మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలంపల్లి పోలింగ్ స్టేషన్లో మూత్రశాలల ఇంకా ఏర్పాటు చేయకపోవడంతో త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మండల వ్యాప్తంగా ఓటర్ స్లిప్పులు పంపిణీ చేస్తున్నారా, లేదా, ఘర్షణాత్మకమైన పోలింగ్ కేంద్రాలుపై ఆరా తీశారు. కొన్ని పోలింగ్ కేంద్రాలలో పాత పోలింగ్ కేంద్రం నెంబరు వేసి ఉండడానికి గమనించడంతో, వాటి స్థానంలో వేసి కొత్త పోలింగ్ కేంద్రం నెంబర్ వేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలపై సలహాలు, సూచనలు అందజేశారు. పోలింగ్ కేంద్రాల సదుపాయాల కల్పనపై సంతృప్తి వ్యక్తం చేసి ఎంపీడీవో చంద్రశేఖర్ ను, పోలింగ్ కేంద్రంలో ఓట్లకు సంబంధించి ఆర్ ఐ నరసింహారావు అందించిన సమాచారంతో సంతృప్తి చెంది ఇరువురిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సామినేని నరసింహారావు, ఎస్సై పుష్పాల రామారావు, కార్యదర్శులు, పోలింగ్ కేంద్రాలకు సంబంధించి బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## బికార్ తండాలో పలు కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరిక



**కుసుమంచి, నవంబర్ 18(మనం న్యూస్):**కూసుమంచి మండలం బికారి తండాకి చెందిన పలు కుటుంబాలు , ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సతీమణి విజయమ్మ సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరినారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# నిరుద్యోగులను మోసం చేసిన కేసీఆర్

**– సిపిఐ బలపరిచిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంటే మేమంతా**

**– ఏఐవైఎఫ్ పాలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి**



**ఖమ్మం రూరల్, నవంబర్ 18(మనం న్యూస్):** తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని ఆశించి.. ప్రాణాలను సైతం అర్పించిన నిరుద్యోగులను సీఎం కేసీఆర్ నిలువునా మోసం చేశారని ఏఐవైఎఫ్ పాలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి విమర్శించారు. శనివారం ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డు లోని సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ (అఖిలభారత యువజన సమైక్య) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ..నీళ్లు.. నిధులు.. నియామకాలు అనే నినాదానికి, నిరుద్యోగులు నిట్టూర్పుగా నిలిచారన్నారు. ఇందుకోసం అనేక పోరాటాలు ,పోలీస్ల లాఠీ దెబ్బలు తింటూ జైల్లో మగ్గారన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు కావస్తున్న నేటికీ నిరుద్యోగ సమస్య తాండవిస్తుందన్నారు. దీనికి తోడు పెళ్లయిన వారికి నేటికీ రేషన్ కార్డులో పేర్లు లేవు . కొత్త రేషన్ కార్డులు ఇచ్చే ఆలోచన కూడా చేయకపోవడం బాధాకరమన్నారు. నిరుద్యోగ భృతి , డబుల్ బెడ్ రూమ్, దళితులకు మూడు ఎకరాల భూమి, కేజీ టు పీజీ ఉచిత విద్య ,ఇంటికో ఉద్యోగం లాంటి అనేక హామీలు నెరవేర్చలేదన్నారు. ధరణి ఓ అద్భుత ఆవిష్కృతంగా ఉదరగొడుతున్నారని, దీంతో 100 ఎకరాల భూములను కెసిఆర్, అతని కుటుంబ సభ్యులు ,బంధువులు, ఎమ్మెల్యేలు హస్తగతం చేసుకున్నారని ఆరోపించారు. లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మీ కమీషన్ల కక్కుర్తి తో ప్రమాదంలో పడిపోయిందని ధ్వజమెత్తారు. ఇప్పటికే రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి మరల మూడోసారి అధికారం చేజిక్కించుకొని దోపిడీకి పాల్పడాలనుకుంటున్నారని , నిరుద్యోగులు గుర్తించి నిలువరించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఆ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శీనన్న గెలుపే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఘనపరపు ఉపేందర్ , నియోజకవర్గ సమితి సభ్యులు దండి రమేష్ పాల్గొన్నారు.

## కొనకండ్లకు నివాళులర్పించిన అఖిలపక్ష నేతలు



**కారేపల్లి రూరల్, నవంబర్ 18 (మనం న్యూస్) :** కారేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు బి ఆర్ఎస్ నేత కొనకండ్ల సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం జరిగిన సంతాప సభలో అఖిలపక్ష నేతలు చిత్రపటానికి పూలు చల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఫౌండర్ ఆలయ ట్రస్ట్ చైర్మన్ పరస పట్టాభి రామారావు, సీనియర్ కాంగ్రెస్ జిల్లా నాయకులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, మండల బి ఆర్ఎస్ పార్టీ పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమా శంకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోమ్లా నాయక్ లు మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎజెండాగా మార్చుకొని కారేపల్లి గ్రామ అభివృద్ధిలో విశేషంగా కృషి చేశారని కొనియాడారు. అపార రాజకీయ అనుభవం గల కొనకండ్ల ఎన్నో ఆటుపోటులు ఎదుర్కొని రాజకీయ జీవితం కొనసాగించారన్నారు. సమస్యల పరిష్కార క్రమంలో తన ఆరోగ్యం సహకరించక పోయిన సమస్యల సాధన కోసం ఆమరణ దీక్షలు చేపట్టిన వ్యక్తి అని అన్నారు . తన రాజకీయ ప్రస్థానంలో ఆర్థికపరంగా ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజా సమస్యలపై పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. కుటుంబానికి ఎల్లవేళలా తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. కొనకొండ్ల సత్యనారాయణ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పర్సా సనత్ కుమార్, కోటి అప్పారావు, బానోతు రామ్మూర్తి, మండేపూడి సత్యనారాయణ, దుగ్గినేని శ్రీనివాసరావు, బి ఆర్ఎస్ నాయకులు రావూరి శ్రీనివాసరావు, జడ్పిటిసి వాంకుడోత్ జగన్, హనుమకొండ రమేష్, నర్సింగ్ శ్రీనివాసరావు, అడప పుల్లారావు, భూక్య కుమార్, ఎండి అనీఫ్, మర్సకట్ల రోశయ్య, జూపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కు అధికారం ఇస్తే రాష్ట్రం అధోగతి



**కారేపల్లి రూరల్, నవంబర్ 18 (మనం న్యూస్) :** రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కెసిఆర్ కు అధికారం ఇస్తే రాష్ట్రం అదొకటి పాలవుతుందని సిపిఐ (ఎంఎల్) ప్రజా పంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ ప్రజల్ని కోరారు. శనివారం కారేపల్లి లో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని, ఎన్నికలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ హామీలు, డబ్బు సంచులతో మరోసారి అధికారంలోకి రావడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్యం కోసం జరిగే ఎన్నికల తంతును పారదర్శకంగా జరగాలని అలా కాకుండా డబ్బు మూటలతో కులం, మతం తదితర వాటితో ఓటర్లు ప్రలోభ పెట్టి అధికారాన్ని చేజిక్కించుకోవడం కోసం టిఆర్ఎస్ ప్రయత్నిస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి, ఎం ఐ ఎం లను ఓడించాలని కోరారు. కాళేశ్వరం తో లక్షల కోట్ల ప్రజాధనాన్ని వృధా చేశారని రైతు బంధు పేరిట గుప్పెడు మంది రైతులకు గంపెడు నిధులు ఇచ్చి గంపెడమంది పేద రైతులకు గుప్పెడు నిధులు ఇస్తున్నారని విమర్శించారు. వైరా నియోజకవర్గ ప్రజలు చిత్తశుద్ధితో ఓటు వేసి ప్రగతి భవన అహంకారాన్ని అధికారం నుంచి దింపాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజలకు ఆప్రజాస్వామిక పాలన అందించి తెలంగాణ సహజ సంపదలను దోపిడీ చేసి రాష్ట్రానికి మునిపెన్నడూ జరగనంత నష్టాన్ని తీసుకొచ్చారన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని 100% అమలు చేయలేదని అన్నారు నిరుద్యోగులకు నోటిఫికేషన్లు, నిరుద్యోగుభృతి కల్పించలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, నాయకులు తేజ, భాస్కర్, వీరన్న, సత్తిరెడ్డి, సరోజినీ, అనసూర్య, సక్రు, పాపారావు, రంగ్య, బాలు, నాగేశ్వరరావు, రాము, రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టిస్తుంది

## మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ కో ప్రచార కమిటీ చైర్మన్ పొంగులేటి

## గోదావరి జలాలతో ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేస్తాం

## మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**పెనుబల్లి, నవంబర్ 18(మనం న్యూస్):** ఈనెల 30న జరుగు సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించి అధికారం చేపట్టబోతుందని మాజీ ఎంపీ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ పొంగులేటీ శ్రీనివాసరెడ్డి అన్నారు, పెనుబల్లి మండల పరిధిలోని కుప్పనగుంట్ల గ్రామం నందు స్థానిక మామిడి తోటలో ఏర్పాటుచేసిన సత్తుపల్లి నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన సమావేశంలో మాట్లాడుతూ, సత్తుపల్లి నియోజకవర్గం లో కరోనా టైంలో స్థానిక ప్రజలకు సేవా కార్యక్రమాలు చెయ్యని స్థానికులు కొందరు బడా బాబులు కేవలం ఎన్నికల అప్పుడే వచ్చి ప్రజాసేవ పేరుతో వందలాదిమంది ఉద్యోగులను దించి ఓట్లను దండుకునే ప్రయత్నం చేస్తున్నారని, సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు డబ్బుకు లొంగే వ్యక్తులు కాదని ప్రజా ఆశీర్వాదం మేరకే పని చే నాయకులనే ఆశీర్వదిస్తారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు, అధికారాన్ని అడ్డం పెట్టుకొని నియోజకవర్గంలో స్థానిక ప్రజలపై కొందరు అక్రమ కేసులు బనాయించి అనేక ఇబ్బందులకు గురి చేసిన వారు తప్పకుండా వారికి రిటన్ గిఫ్ట్ ఇచ్చి ఇంటికి పంపుతారని ఆయన తెలిపారు, అందరూ ఐక్యతతో పనిచేసి మట్టా రాగమయి గెలుపుకు కృషి చేయాలని జిల్లాలో పదికి పది సీట్లు సాధించడానికి మీ అందరి ఆశీర్వాదం కావాలని అధికార పార్టీ ధనబలంతో ఎన్నికలలో గెలవాలని ప్రయత్నిస్తుందని ప్రజాబలంతో మీ ముందు డాక్టర్ మట్టా రాగమయి ఉన్నారని, ప్రజా ఆకాంక్ష మేరకు మట్టా రాగమయిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు స్ఫూర్తితో ఎన్టీ రామారావు ఆశయాలతో రాజకీయాల్లోకి వచ్చిన తాను సత్తుపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో జలగం వెంగళరావు పేరు ప్రఖ్యాతలను నిలుపుతూనే ఆయన చేసిన అభివృద్ధిని కొనసాగింపుగా అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని సత్తుపల్లి కీర్తిని రాష్ట్రంలో చాటి చెప్పానని అలాంటి చైతన్యవంతమైన సత్తుపల్లి ప్రజలు ప్రజా ఆకాంక్ష మేరకు ప్రజా సేవ చేసే వ్యక్తులకే పట్టం కడతారే తప్ప ధన బలంతో ఓట్లు కొల్లగొట్టి లబ్ధి పొందాలని రాజకీయ నాయకులకు పట్టం కట్టారని ఈ సందర్భంగా ఆయన పలువిషయలు గుర్తు చేశారు, డాక్టర్ మట్టా దయానంద్ డాక్టర్ రాగ మయి లు మీరందరికి తెలిసిన వ్యక్తులుగా దాదాపు 30 సంవత్సరాల నుంచి వైద్య రంగంలో సేవలు అందిస్తూ ఎంతో మంచి పేరు తెచ్చుకున్నారని ఆ సేవలు కొనసాగింపుగా రాజకీయాల్లోకి వచ్చి మరింతమందికి సేవలందించే అవకాశాన్ని సత్తుపల్లి ప్రజలు వారికి కల్పించి రానున్న ఎన్నికల్లో సత్తుపల్లి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేయాలని జిల్లాలో పనికి పది స్థానాలు కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అది సత్తుపల్లి నుంచే ప్రారంభం కాబోతుందని ధీమా వ్యక్తం చేశారు, ఖమ్మం జిల్లాకు గోదావరి జిలాలు తీసుకువచ్చి సత్తుపల్లి పరిసర ప్రాంతాలను సస్యశ్యామలం చేసే అంతవరకు నా రాజకీయ జీవితానికి సార్ధకతలేదని రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీని ఒప్పించి ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలను తీసుకొచ్చే బాధ్యత పొంగులేటి నేను బాధ్యత తీసుకుంటామనిఅన్నారు, ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద రాగమయి మాట్లాడుతూ, బంగారు తెలంగాణ అని చెప్పి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ అన్ని హామీలను విస్మరించిందని ప్రజలను తోపాటు రాజకీయ నాయకులను కూడా మోసం చేసిందని, నిరుద్యోగ లకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని,; దళితులకు ఇస్తున్న అన్నా మూడు ఎకరాల భూమి ఎటుపోయిందని, విస్మరించిన బీఆర్ఎస్ పార్టీని రానున్న ఎన్నికల్లో తరిమి తరిమి కొట్టాలని ఈనెల 30వ తారీఖున జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్లో మూడో నెంబర్ గుర్తు హస్తం హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు, ప్రజాసేవ కోసమే గత ముప్పై ఏళ్లుగా ఈ ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాల నిర్వహించామని కరోనా సమయంలో అనేక వందల మందికి సేవా కార్యక్రమాలు ప్రతిరోజ అందించామని మీ ఇంటి ఆడబిడ్డగా మీ చెల్లిగా మీ అక్కగా మీ వదినగా దీవించి ఆశీర్వదించాలనిఆమె కోరారు,కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ మెంబర్ మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి కృష్ణుడు బలానికి లక్ష్మణుడు తోడైనట్లు తుమ్మల బలంతోపాటు పొంగులేటి బలం తోడవడంతో బీఆర్ఎస్ పార్టీకి జిల్లాలో గడ్డు పరిస్థితిలో ఏర్పడ్డాయని జిల్లాలో పద్దికి పది స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టబోతుందని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు, ఈ కార్యక్రమంలో వంకాయలపాటి వెంకటేశ్వరరావు, పసుమర్తి చందర్రావు, కాపా సుధాకర్, రావిచెట్టి మనోహర్ నాయుడు, సీతారామ స్వామి, నున్న రామకృష్ణ, చల్లగుళ్ళ నరసింహారావు, కొత్తూరు ప్రభాకర్ రావు, అత్తునూరి రంగారెడ్డి, బండి గురునాథ్ రెడ్డి, కాసర చంద్రశేఖర్ రెడ్డి, నారాయణవరపు శ్రీనివాసరావు, వెల్ది జగన్మోహన్రావు, దండు ఆదినారాయణ, బొంతు శ్రీనివాసరావు, చీకటి రామారావు, శివ వేణు, తోపాటు ఐదు మండలాల ముఖ్య కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేద ప్రజలకు న్యాయం

## పిండిప్రోలు ఇంటింటి ప్రచారంలో చావా శివరామకృష్ణ

**తిరుమలాయపాలెం, నవంబర్ 18 (మనం న్యూస్):** కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పాలేరు డివిజన్ నాయకులు చావా శివరామకృష్ణ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతోపాటు ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టోని పిండిప్రోలు గ్రామ ప్రజలకు వివరించేందుకు ఇంటింటికి తిరుగుతూ పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇంకా ఎన్నికల సమయానికి 10 రోజుల సమయం ఉండటంతో కాంగ్రెస్ సైనికులు శక్తివంతం లేకుండా కృతచేసి శీనన్నను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు దొడ్డ గురవయ్య జాల కిరణ్, రావూరి యాకుబ్ రావు, చామకూరి శ్రీనివాస్ రావిండ్ల సుధాకర్ , మేకల సత్యనారాయణ, రామిండ్ల సుందరయ్య చామకూరి నరసయ్య, చామకూరి కృష్ణయ్య, టెంకటి నాగేశ్వరరావు గోకనపల్లి, శ్రీను, రామిండ్ల వెంకన్న, జాల నాగేశ్వరావు, దూదిమెట్ల వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపిని, బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలను ఓడించండి

## ప్రజాపంథా జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు

**తిరుమలాయపాలెం,నవంబర్ 18 (మనం న్యూస్):** మతోన్మాద బిజెపిని, దానికి అంటగాకుతున్న బిఆర్ఎస్‌ను, ఎంఐఎంను ఓడించాలని ప్రజాపంథా ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు కోరారు. దమ్మాయిగూడెం లో మాజీ ఎంపీటీసీ సభ్యులు పమ్మి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాపంథా పోటీలో ఉన్న అభ్యర్థులకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమగ్ర వ్యవసాయ కూలీ చట్టం అమలు చేయాలని, ఉద్యోగులకు కనీస వేతన చట్ట అమలు చేయాలని, కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య, అందరికీ ఉచిత వైద్యం, అర్హులైన వారందరికీ గృహ వాసవి కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడెం మాజీ సర్పంచి కూసు అప్పారావు. ప్రజాపంథా పాలేరు డివిజన్ కార్యదర్శి కామ్రేడు బందెల వెంకయ్య.




ప్రజాపంథ జిల్లా నాయకులు కమ్మ టి నాగేశ్వరరావు. పాలేరు డివిజన్ నాయకుడు తిమ్మిడి హనుమంతరావు. ప్రజాపంథా తిరుమలాయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు. పి వై ఎల్ నాయకులు ఉన్నం నరేష్. గోకినపల్లి నరేష్. వీరదాసు వెంకన్న. లాలయ్య. పమ్మి జగదీష్. ఉన్నాం నాగేశ్వరరావు. యువకులు మహిళలు హాజరైనారు.

# కమల్ రాజు తనయుడు అభ్యుదయ్ ప్రచారం



**ఎర్రుపాలెం ,నవంబర్18(మనం న్యూస్)**: మధిర శాసనసభ్యునిగా తన తండ్రికి ఒక అవకాశం కల్పించాలని మధిర బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు తనయుడు లింగాల అభ్యుదయ్ ఓటర్లను కోరారు. శనివారం సాయంత్రం ఎర్రుపాలెం మండలం మామునూరు గ్రామంలో ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న కమల్ రాజు ని ఆదరించాలని తద్వారా అది మధిర అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. గత ప్రభుత్వాలు ఎప్పుడు చేయని విధంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికి చేర్చిన ఘనత కేసిఆర్ ది అన్నారు. విద్యార్థి, యువతకు బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ పెద్దపేట వేసారని గుర్తు చేశారు. రైతాంగానికి 24 గంటలపాటు ఉచిత విద్యుత్ కొనసాగాలంటే కేసీఆర్ఆర్ రే మళ్ళీ గెలవాలని అందుకు ప్రజలందరూ కారు గుర్తుపై ఓటు వేసి కేసిఆర్ కి మద్దతుగా నిలవాలి అన్నారు.అనంతరం కాంగ్రెస్ మరియు ఇతర పార్టీల నుండి 10 కుటుంబాల వారికి పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్ లోకి సాదరంగా ఆహ్వానించారు.

# ఆరు గ్యారెంటీలతో ప్రజలకు భరోసా

**కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణకు మేలు**

**ఐక్య పోరాటంతోనే బిఆర్ఎస్ ఇంటికి**

**ఎన్నికల ప్రచారంలో కూనంనేని**



**పాల్వంచ, నవంబర్ 18 (మనం న్యూస్):** కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో ప్రజలకు భరోసా ఏర్పడుతుందని సిపిఐ కొత్తగూడెం అభ్యర్థి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకు రాగలిగిన ఆ పథకాలు అమలు జరగాలంటే సిపిఐ, కాంగ్రెస్ ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలన్నారు. కొత్తగూడెం నియోజక వర్గంలో కాంగ్రెస్, సిసిఎం, టిజిఎస్, టిడిపి బలపర్చిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు కంకి కొడవలి గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం నియోజక వర్గ పరిధిలోని పాల్వంచ పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. ప్రతి బస్తీలోనూ కూనంనేనికి ఎదురెగి స్వాగతం పలికారు. ప్రతి బస్తి నుంచి కదిలి ప్రచార కార్యక్రమంలో పాలుగునారు. ఈ సందర్భంగా పలు బస్తిలలో జరిగిన రోడ్ షో లో కూనంనేని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి మహిళ ఖాతాలో నెలకు రూ.2,600 జమ చేయనున్నారని కూనంనేని తెలిపారు. మహిళలు ఆర్థిక ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ పథకం ఎంతో దోహదం చేస్తుందని కూనంనేని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రూ.500 ఉన్న గ్యాస్ ధర ఇప్పుడు రూ. 1150కు చేరిందని కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గ్యాస్ బంద రూ. 600 లకే అందించనుందని ఆయన తెలిపారు. 2018 నుంచి లక్ష రూపాయల లోపు వ్యవసాయ రుణాలను రద్దు చేస్తామని కేసిఆర్ చెప్పి ఇప్పటికీ రద్దు చేయకుండా రైతులను మోసం చేశారని కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజుల్లో రెండు లక్షల రూపాయల రైతు రుణాన్ని రద్దు చేస్తారని అలాగే రైతుబంధు రూ. 16వేలకు పెంచడంతో పాటు కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులకు కూడా బీమా కల్పించడం జరుగుతుందని కూనంనేని తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమల నీళ్లు, నిధులు, నియామకాల కోసమే జరిగిందని కానీ తొమ్మిదిన్నర ఏళ్లలో యువత నిర్వీర్యమైందని ఉపాధి, ఉద్యోగ అవకాశాలు స్వరాష్ట్రంలో వట్టిపోయాయని సాంబశివరావు తెలిపారు. యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతను ఆదుకునేందుకు కాంగ్రెస్ ఒక పథకాన్ని రూపొందించిందని ఆ పథకం అమలు కావాలంటే కొత్తగూడెంలో సిపిఐ అభ్యర్థిని గెలిపించాలన్నారు. సింఛన్ సైతం పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా పింఛన్లు సైతం నాలుగు వేల రూపాయలకు పెంచనున్నట్లు సాంబశివరావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు తూచ తప్పకుండా అమలు చేసేందుకు మిత్రపక్షంగా ఉన్న సిపిఐ కృషి చేస్తుందని కూనంనేని తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ, కాంగ్రెస్, టిజెఎస్, సిపిఎం, టిడిపి నాయకులు పాల్గొన్నారు..



# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే : మాజీ మంత్రి తుమ్మల







**దమ్మపేట, నవంబర్ 18(మనం న్యూస్):** రాబో యేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి ఆదినారాయణ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో తుమ్మల మాట్లాడారు. శ్రీనివాసరెడ్డికి నాకు మధ్యలో ఏదో గ్యాప్ ఉందని గొడవలు సృష్టించటానికి అధికార పార్టీ చూస్తుందని కానీ మా మధ్య అలాంటి భేదాలు లేవని ఈ జిల్లాని ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో మా వంతు కీలక పాత్ర పోషిస్తామని ఆయన తెలియజేశారు అలాగే అతి తక్కువ సమయం ఉంది ఈ సమయంలో ప్రతి ఒక్కరూ గట్టిగా కృషి చేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే అర్హత ప్రతిపక్షాలకు లేదని ఆయన అన్నారు అలాగే తాను ఎవరిని పిలవనని ఎవరి వల్ల ఎవరు అభివృద్ధి అయ్యారో వారికి తెలుసని ఆయన అన్నారు 30 వ తారీకు వరకు మీ పనిని మూడో తారీకు నుంచి మా పనిని ఆయన తెలియజేశారు ఏ గ్రామానికి ఏమి కావాలో మాకు స్పష్టంగా తెలుసని ప్రతి గ్రామంలో తిరిగిన గుర్తులే ఇంకా మాకు చెరిగిపోలేదని ఆయన తెలియజేశారు రాష్ట్రంలో నియోజకవర్గాల్లో అభివృద్ధి చేసే పనిని అటు శ్రీనివాసరెడ్డి నేను చూసుకుంటానని ఆయన కార్యకర్తలకు భరోసా ఇచ్చారు ఆదినారాయణ మాట్లాడుతూ జారే ఆదినారాయణ గెలిస్తే గిరిజనులకు మాత్రమే ఉపయోగపడతాడని మిగతా వారికి అండగా ఉండడు అని నాపై దుష్ప్రచారం చేస్తున్నారు అని నాలో అలాంటి భావాలు లేవని నేను అందరి వాడినని నాకు ఎవరిపై వ్యక్తిగత కక్ష సాధించే గుణం నా దగ్గర లేదని ఆయన అన్నారు తదనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆదినారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చాలా మంచి వ్యక్తిని అలాంటి వారికి ఓటు వేస్తే నియోజకవర్గం అభివృద్ధి అవుతుందని కార్యకర్తల సైనికుల పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముఖ్య కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# గడపగడపకూ వెళ్లి.. ఆరు గ్యారెంటీలను వివరించి..

**పొంగులేటి గెలుపు కోసం ప్రసాద్ రెడ్డి ముమ్మర ప్రచారం**



**తిరుమలాయపాలెం, నవంబర్ 18 (మనం న్యూస్):** కాంగ్రెస్ పాలేరు అసెంబ్లీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భారీ మెజారిటీని కాంక్షిస్తూ కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి శనివారం రాత్రి ముమ్మర ప్రచారం చేశారు. రమణ తండా, బలరాం తండా, బాలాజీ నగర్ తండా, బీసరాజుపల్లి తండా, ఏదుళ్ల చెరువు ల్లో గడపగడపకూ వెళ్లి హస్తం గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో మహిళలు, వృద్ధులు, నిరుపేదలు, నిరుద్యోగులు, రైతులు, కౌలు రైతుల కోసం ఆరు గ్యారెంటీలను పొందుపరిచినట్లు తెలిపారు. అర్హులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వంలో లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్లో చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, ఎంపీపీ బోడా మంగీలాల్, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ ఐఎన్ టీ యూ సీ జిల్లా బాధ్యులు కొత్తా సీతారాములు నాయకులు రామసహాయం అరవింద రెడ్డి, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, వేదుల్ల సర్పంచ్ బైరా మౌనిక మహేష్ కాంగ్రెస్ జిల్లా యూత్ నాయకులు జాల కిరణ్ బాల నాగేశ్వరరావు దూదిమెట్ల వెంకట్ సిపిఐ మండల సాయ కార్యదర్శి చీమ రామకృష్ణ, ఎంపీటీసీ భూక్య శాంతమోహన్ వై ఎస్ ఆర్ టీ పీ నాయకులు పాల్గొన్నారు.

# తురకగూడెం గ్రామంలో కందాళ ప్రచారానికి ప్రజల నీరాజనం



**కూసుమంచి, నవంబర్ 18(మనం న్యూస్)** :గులాబీ జెండా నిరుపేదలకు అండగా నిలిచిందని, కేసిఆర్ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని పథకాలను రాష్ట్రంలో అమలు చేశారన్నారుఅని పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్రెడ్డి అన్నారు ,రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బందు, బీసీ బందు, కేసీఆర్ కిట్టు ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసిఆర్ కే దక్కిందన్నారు. బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రాగానే మహిళలకు ప్రతినెల 3 వేల రూపాయకు అందిస్తామని, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని, ఆసరా పింఛన్లను ఐదువేలకు, వికలాంగుల పింఛను 6వేలకు, రైతుబంధును 16 వేలకు, ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని 15 లక్షల రూపాయలకు పెంచుతామన్నారు. తెల్ల రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించడంతోపాటు ఐదు లక్షల రూపాయల బీమా వర్తింప చేస్తామన్నారు.కావున ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి అసెంబ్లీకి పంపితే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఇంటూరు బేబీ, డిసిసిపి డైరెక్టర్ శేఖర్ ,ఎంపీపీ శ్రీనివాస్ నాయక్ ,పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య , పాష ,ఆత్మ చైర్మన్ రామసాయం బాలకృష్ణారెడ్డి, కొమ్ము వెంకటేష్ , కొమ్ము అశోక్, కొమ్ము సత్యం, పాల్గొన్నారు.

# బీఆర్ఎస్తోనే తండాల అభివృద్ధి

**ఎన్నికల ప్రచారంలో కందాళ దీప్తి**



**కూసుమంచి, నవంబర్ 18(మనం న్యూస్):** బిఆర్ఎస్తో తండాల అభివృద్ధి సాధ్యమని కందాళ దీప్తి పేర్కొన్నారు. కూసుమంచి మండలం పురియా తండా, బోడియా తండా,బండ మీద తండా గ్రామాల్లో కందాళ ఉపేందర్ రెడ్డి కుమార్తె కందాల దీప్తి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మా కుటుంబం కంటే పాలేరు ప్రజలను ఎక్కువగా నాన్న పట్టించు కుంటారని తెలిపారు. పాలేరు ప్రజలకు ఏ సమస్యలు ఉన్నా వెంటనే స్పందించి పరిష్కరిస్తున్నారని, ప్రతి సామాన్యుడి నుండి ఫోన్ వచ్చిన వెంటనే ఆ ఫోను కాలుకు స్పందించి వారి సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్న ఒక గొప్ప మహోన్నత వ్యక్తి అని అన్నారు, అలాంటి వ్యక్తి గత ఐదు సంవత్సరాల నుండి పాలేరు ప్రజలకు సేవ చేస్తున్నారని, మరిన్ని సేవలు అందించడం కోసం రానున్న ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందాల ఉపేందర్రెడ్డి, జెడ్పిటిసి ఇంటూరు బేబీ, ఎంపీపీ శ్రీనివాస్ నాయక్ , డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, అసిఫ్ పాషా, చాట్ల పరశురాం, ఆతపాల్గొన్నారు.బాలకృష్ణ రెడ్డి, రామ్ కుమార్, పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్న కాంగ్రెస్

## ప్రచారంలో జన నిరాజనాలు అందుకున్న పొదెం

## చర్లలో భారీ ర్యాలీ నిర్వహించిన పార్టీ శ్రేణులు





**చర్ల, నవంబర్ 18 ( మనం న్యూస్ ) :** పల్లె నుంచి పట్టణాల వరకు విస్తృత స్థాయిలో ప్రచారం చేస్తున్నారు.హస్తం పార్టీకే పట్టం కట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి బలంగా తీసుకెళు న్నారు. క్షేత్రస్థాయిలో ప్రచారం ముమ్మరం చేసిన అభ్యర్థులు.. ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని వేడుకున్నారు. చర్ల మండలం లో శనివారం భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొదెం వీరయ్యా చర్ల మండల వ్యాప్తంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా పర్ణశాల రాళ్ళగూడెం చేరుకున్న పొదెం వీరయ్య కు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుండి కుదునూరు, ఆర్ కొత్తగూడెం, సత్యనారాయణపురం, చర్ల, సుబ్బంపేట గ్రామాల్లో ప్రచారాలు నిర్వహించారు. పలు గ్రామాల ప్రజలు కాంగ్రెస్ పార్టీలోకి పొదెం వీరయ్య సమక్షంలో చేరడం జరిగింది. చర్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లో పలు పార్టీలకు చెందిన 50 కుటుంబాలు పొదెం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. అనంతరం వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలకు సాధారణంగా స్వాగతం పలికారు. అక్కడినుండి పాత చర్లలో ఉన్నటువంటి భక్తాంజనేయ స్వామి ఆలయంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పొదెం వీరయ్య మాట్లాడుతూ నవంబర్ 30న జరగబోతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గెలిచిన అనంతరం గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్ష కోట్లు దోచుకున్న బిఆర్ఎస్ నాయకులు తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.బిఆర్ఎస్ పార్టీ నాయకుల్లాగా తాను అమ్ముడుపోయే వ్యక్తిని కాదని కోట్లాది రూపాయల ఆశ చూపిన తాను బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లలేదని స్పష్టం చేశారు.తాను బిఆర్ఎస్ లో చేరలేదని అక్కస్సుతో నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయలేదని విమర్శించారు. అభివృద్ధి నిధులు కేటాయించాలని పలుమార్లు ముఖ్యమంత్రి కేసీఆర్ కి వినతి పత్రం అందజేసిన నిధులు కేటాయించలేదని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ భద్రాచలంపై సవతి తల్లి ప్రేమను కనబరుస్తున్నారని, భద్రాచలంలో అడుగు పెట్టేందుకే కెసిఆర్ భయపడుతున్నారని విమర్శించారు. రామాలయం అభివృద్ధికి 100 కోట్లు, భద్రాచలం పట్టణ అభివృద్ధికి 1000 కోట్లు మంజూరు చేస్తానని ప్రకటించిన ముఖ్యమంత్రి మొండిచేయి చూపారని ఆరోపించారు. కెసిఆర్ గ్రామాల్లో అభివృద్ధి చేసింది ఏమీ లేదని అమాయక ఆదివాసీలతో ఓట్లు వేయించుకొని గెలిచి వారి సమస్యలను గాలికి వదిలేసిన కెసిఆర్ కు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ అన్న కెసిఆర్ ఎంతమందికి డబ్బులు బెడ్ రూమ్ లు ఇచ్చారో చెప్పాలని నిలదీశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వలస ఆదివాసీల ప్రధాన సమస్య అయినటువంటి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయిస్తామని అన్నారు.కార్యక్రమంలో టి పిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీఎంఎస్ డైరెక్టర్, పరుచూరి రవికుమార్, చర్ల మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసి ఇర్పా శాంతా, ఎంపీటీసీ మడకం పద్మ, సీనియర్ నాయకులు జవ్వాది రవి కుమార్, బండారు రామకృష్ణ,చీమలమర్రి మురళీకృష్ణ, దైవ భక్తుని రామకృష్ణ, చీమకుర్తి వీరభద్రం, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యులు అడగర్ల తాతాజీ, పాల్వంచ రామారావు, నూప తిరుపతి, పులి గుండాల సర్పంచ్ సోడి చలపతి,ఉప్పరిగుడం సర్పంచ్ ఎలకం నరేంద్ర,విజయ్ నాయుడు,సుందరి సురేష్,చీమకుర్తి సాయిచరణ్, బండి వేణు, ముత్యాల తేజ, బైరెడ్డి జగదీష్, తోటమల్ల వరప్రసాద్,ఆలం శివ,సాగర్ తదితరులు పాల్గొన్నారు

## నేడు భద్రాచలానికి కేటీఆర్ రాక



**భద్రాచలం, నవంబర్ 19 (మనం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రేపు బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావ్ తరపున భద్రాచలంలో ప్రచారం నిర్వహించనున్నారు. హైదరాబాదు నుండి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి సారపాక బిపిఎల్ హైస్కూల్ గ్రౌండ్స్ లో ఉదయం 11 గంటలకు దిగనున్న కేటీఆర్.అక్కడి నుండి రోడ్డు మార్గం ద్వారా భద్రాచలం చేరుకోనున్నారు.ఉదయం 11:15 గంటలకు శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకోనీ అనంతరం 11:30 గంటలకు ఉన్న భద్రాచలం పట్టణంలో రోడ్ షో, స్ట్రీట్ మీటింగ్ లో పాల్గొననున్నారు.

## కరకగూడెం పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్





**కరకగూడెం, నవంబర్ 18 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లో ఏడుల్ల బయ్యారం సిఐ శివ ప్రసాద్ ఆధ్వర్యంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ముందస్తుగా మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా.. మండల ప్రజలకు మేమున్నామంటూ భరోసా కల్పిస్తూ జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాల మేరకు మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.30 న జరగనున్న ఎన్నికల్లో ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లొంగవద్దని.. రాజ్యాంగం కల్పించిన ఓటు ద్వారా నాయకులను ఎన్నుకోవాలని.. శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు, రాజకీయ నాయకులు సహకరించాలని పోలీసులు తెలిపారు..ఈ ఫ్లాగ్ మార్చ్ లో మణుగూరు సబ్ డివిజన్ పోలీస్ అధికారులు , టి ఎస్ ఎస్ పి పోలీస్ సిబ్బంది, సీఐఎస్ఎఫ్ బెటాలియన్ సిబ్బంది , ఏడూళ్ల బయ్యారం సి.ఐ శివప్రసాద్ లు కరకగూడెం ప్రధాన రహదారి మీదుగా సీతారాంపురం వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు... ఈ కార్యక్రమంలో కరకగూడెం ఎస్ఐ రాజారాం ఏడూళ్ల బయ్యారం ఎస్సై సురేష్.ఏ ఎస్ ఐ రాంకీ యాదవ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## రేగా గెలుపే లక్ష్యంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు



**బూర్గంపహాడ్, నవంబర్ 18 (మనంన్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామ పంచాయతీ లో రేగా గెలుపే లక్ష్యంగా గడపగడపకు ప్రచారంలో అధిక సంఖ్యలో పాల్గొన్న బిఆర్ఎస్ శ్రేణులు బి ఆర్ ఎస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ పినపాక నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా పోరాడి అనేక అభివృద్ధి సంక్షేమాలను తీసుకువచ్చి నియోజకవర్గంలోని ప్రతి మండలానికి మండలంలోని ప్రతి పల్లెను అభివృద్ధి చేసిన ఘనత రేగా కాంతారావుకు చెందుతుందని అట్టి అభివృద్ధి ప్రదాతను మరల గెలిపించుకునే బాధ్యత మన అందరిదీ అని అభివృద్ధి జరగాలి అంటే మళ్లీ రేగా రావాలి కారు గుర్తుకు ఓటేద్దాం రేగా కాంతారావుని గెలిపిద్దాం అంటూ నినాదాలు చేస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి శ్రీలత పిఎసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్ ఐటీసీ యూనియన్ నాయకులు సారపాక టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీను యువజన నాయకులు ముఖ్య నాయకులు ముఖ్య కార్యకర్తలు మైనార్టీ సంఘాల నాయకులు పలు సంఘాల నాయకులు మహిళ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తండ్రికి తలకొరివి పెట్టి దహన సంస్కారాలు నిర్వహించిన కూతురూ ..



**గుండాల, నవంబర్ 18 (మనం న్యూస్ ) :** ప్రతి తండ్రి తన అంతిమ సంస్కారాలు చేసేందుకు కొడుకును వారసుడిగా కోరుకుంటాడు కానీ కొడుకు కంటే కూతురు తక్కువేం కాదంటూ కూతురే కొడుకుగా తండ్రికి దహన సంస్కారాలు నిర్వహించి తలకొరివి పెట్టిన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల లో చోటుచేసుకుంది. గుండాల మండల కేంద్రానికి చెందిన బత్తిని శ్రీను (45) గత కొంతకాలం నుండి అనారోగ్యానికి గురైనాడు శుక్రవారం మరణించడంతో తండ్రికి శ్రీను పెద్దకూతురు మౌనిక తలకొరివి పెట్టి దహన సంస్కారాలు నిర్వహించింది.ప్రపంచమంతా శాస్త్ర సాంకేతిక రంగంలో దూసుకుపోతున్న తరుణంలో సమాజంలో స్త్రీ పురుష భేద భావాలు కొనసాగుతూనే ఉన్నాయి కానీ మహిళల్లో కూడా మార్పులు వస్తున్నాయని ఈ సంఘటన ద్వారా రుజువయింది. తండ్రికి తల కొరివి పెట్టేందుకు ముందుకు వచ్చిన మౌనికను గుండాల గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## 12 వసంతాలు పూర్తి చేసుకున్న నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్



**బూర్గంపహాడ్, నవంబర్ 18 (మనం న్యూస్) :** బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లి బంజర్ గ్రామ పంచాయతీ లో గల నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఈ రోజు 12 వసంతాలు పూర్తి చేసుకొని 13 వ వసంతం లోకి అడుగు పెడుతున్నా శుభ సందర్భంగా నేస్తం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా వార్షికోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామ కొండారెడ్డి మాట్లాడుతూ ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా ట్రస్ట్ అభివృద్ధికి సహకరించిన సభ్యులు అందరికీ కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. అలాగే భవిష్యత్ లో ప్రతి పేద వారికి విద్య,వైద్యం కొరకు సహాయం చేయడానికి ఎల్లవేళలా ముందుంటామని చెప్పడం జరిగింది. చేయి చేయి కలుపుదాం చేయూత నిద్దాం అనే నినాదంతో 18/11/2011 న 13 మంది సభ్యులు తో ఏర్పాటు చేసిన నేస్తం ట్రస్ట్ ఈ 12 సంవత్సరాలలో ఎంతో మంది పేదవారికి విద్య,వైద్య కొరకు సహాయం చేయడం,అలాగే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను ప్రోత్సహించడానికి మండల స్థాయిలో కాంపిటీషన్ నిర్వహించి బహుమతులు అందించడం ,రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం,రక్త దానం చేయడం, ప్లాస్టిక్ నిర్మూలన వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని అలాగే భవిష్యత్ లో ఇంకా ఎంతోమంది పేదవారికి సహాయం చేసే దిశగా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ చింతా అంకిరెడ్డి,సెక్రటరీ ఇండ్ల వెంకట రాజేష్ ,సభ్యులు సంక సురేష్ ,బత్తుల రామ కొండారెడ్డి(సొసైటీ డైరెక్టర్ ),పేరం రామిరెడ్డి,ఆవుల నాగార్జున , దుగ్గిరెడ్డి బాల నారాయణరెడ్డి,బత్తుల కోటీశ్వరి,బత్తుల మల్లీశ్వరి, పేరం అరుణ,సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న క్వింటా ధర రూ 2135 గా రేటు నిర్ణయం



**గుండాల, నవంబర్ 18 (మనం న్యూస్ ):**మొక్కజొన్న క్వింటా రూ 2135 ను ధర గా రైతుల సమక్షంలో వ్యాపారస్తుల వివిధ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ధర నిర్ణయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మొక్కజొన్న రైతులకు ఆదుకోవాలని ఉద్దేశంతో వ్యాపారస్తులందరూ ఒక ధర నిర్ణయించడం జరిగిందని దాని వలన రైతులు దళారిల వద్ద మోసపోకుండా అధిక లాభాలు పొందవచ్చు అని వారు తెలిపారు. మండల వ్యాప్తంగా ఇదే రేటు అమలవుతుందని దీనికంటే తక్కువగా మొక్కజొన్న కొనుగోలు చేస్తే వారిపైన చర్యలు ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు మానాల వెంకటేశ్వర్లు, మానాల ప్రభాకర్, తిరికోల్లురి వెంకటేశ్వర్లు, మాడేమంగయ్య ,వీరస్వామి,గుండాల సర్పంచ్ కోరం సీతారాములు, ప్రజా పంథా మండల కార్యదర్శి కొమరం శాంతయ్య ,ఎంపీటీసీ కృష్ణారావు, కాంగ్రెస్స్ నాయకులు ఈసం పాపారావు, తుడుం దెబ్బ నాయకులు పూనెం శ్రీనివాస్, ఎర్రయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ కి ఫ్రీజర్ వితరణ



**పినపాక, నవంబర్ 17(మనం న్యూస్) :** పినపాక మండలం, పినపాక గ్రామ పంచాయితీ లో గల ప్రముఖులు , గ్రామ పెద్దలు పార్థివ దేహాల అవసర నిమిత్తం గ్రామ పంచాయితీ కి ఫ్రీజర్ బాక్స్ కావాలని అడగగా వెంటనే స్పందించి శనివారం నాడు కీ.శే.దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వర రావు గారు. ఫ్రీజర్ బాక్స్(ఐస్ బాక్స్) ను వితరణ గా అందజేశారు. ఈ సందర్భంగా పంచాయితీ సభ్యులు, ప్రజలు ఆయనకు , చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పెద్దలు కొలేటి భవాని శంకర్ గారు,గ్రామ పంచాయితీ సూపర్ వైజర్ తిరుపతి,కోలేటి సత్యనారాయణ, సాల్వేరు వీరయ్య, తన్నీరు శ్రీనివాసరావు, పంచాయితీ సభ్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సారపాకలో తాగునీటి కష్టాలు



**బూర్గంపహాడ్, నవంబర్ 18 (మనంన్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామం లో తాగునీటి కోసం ప్రజలు అవస్థలు పడుతున్నారు. సారపాక ఎమ్మెస్సార్ పబ్లిక్ స్కూల్ లైన్ లో గత సంవత్సరం కాలం నుండి మిషిన్ భగీరథ నీళ్ల రాక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు గోదావరి నది పక్కన ఉన్నా కూడా తాగడానికి గుక్కెడు మంచి నీళ్లు రావడం లేదని వాపోతున్నా గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ ఈవో కి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదు అదేవిధంగా అధికార పార్టీకి చెందిన నాయకులు సారాపాక అభివృద్ధి పనులు ఎన్నో చేశాము అని కళ్ళ బొల్లి మాటలు చెప్తున్నారు. నీళ్లు రావడం లేదు అని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదు కానీ ఇప్పుడు మాత్రం ఓట్లు అడగడానికి అందరూ కలిసి కట్టుగా వస్తున్నారని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా మా మొర ఆలకించి మంచి నీటి సమస్య తీర్చి ఒట్లు ఆడగడానికి రావాలని ఒటర్లు ఆవేదన చేస్తున్నారు.

## రేగాకు ఓబి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మద్దతు

**మణుగూరు, నవంబర్ 18 (మనం న్యూస్)** : మణుగూరులోని మూడు ఓసి 2– దుర్గ, ఓసి 4 – దుర్గ, మల్లేపల్లి ఓసి – మహాలక్ష్మి కంపెనీల బి ఆర్ టి యూ కార్మికులు మరియు మణుగూరు మండలంలో ఉన్న అసంఘటిత కార్మికులు ఈ నియోజకవర్గ ప్రజలందరూ రేగా కాంతారావు ని గెలిపించాలని బి ఆర్ టి యూ యూనియన్ తరపున కోరుచున్నాము. గత అనేక సంవత్సరాల నుండి అనేక మంది అనేక పార్టీల నుండి ఎమ్మెల్యేలుగా గెలిచి ఈ పినపాక నియోజకవరర్గాన్ని అభివృద్ధికి దూరంగా ఉంచారు. రేగా కాంతారావు గత నాలుగు సంవత్సరాల నుండి అనేక అభివృద్ధి కార్యక్రమాలు తాగునీరు, సాగునీరు, వైద్యపరంగా వంద పడకల ఆసుపత్రి లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. మరలా ఇప్పుడు గెలిచిన తర్వాత చేయవలసిన అభివృద్ధి ప్రణాళికలను కూడా సిద్ధం చేసి ఉంచారు.



## కాంగ్రెస్ అభ్యర్థి పాయంకే మా సంపూర్ణ మద్దతు

### నియోజకవర్గ టిడిపి నాయకులు వట్టం నారాయణ దొర



**మణుగూరు, నవంబర్ 18 (మనం న్యూస్) :** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పినపాక నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశంలో ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ పోటీ చేయనందున ప్రత్యేకంగా ఎవరికి మద్దతు ఇవ్వాలని విషయాన్ని అధిష్టానం ప్రకటించనందున, మొదటినుండి టిఆర్ఎస్ ప్రభుత్వం టిడిపికి వ్యతిరేకంగా వ్యవహరిస్తూ టిడిపి పార్టీని తెలంగాణ రాష్ట్రంలో లేకుండా చేయాలని కెసిఆర్ చేస్తున్నటువంటి ప్రయత్నాలను తెలుగుదేశం కుటుంబ సభ్యులందరూ గమనిస్తూనే ఉన్నారు, చంద్రబాబు ని అక్రమంగా అరెస్టు చేసి జైల్లో నిర్బంధిస్తే ప్రపంచవ్యాప్తంగా నిరసనలు తెలియజేసినా రు. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు ఐటి ఉద్యోగులు చంద్రబాబు అభిమానులు నిరసన కార్యక్రమాలు చేపడితే కెసిఆర్ హేళనగా మాట్లాడి తెలంగాణలో నిరసనలు చేస్తే కేసులు పెట్టి జైలుకు పంపమని ఆదేశాలిచ్చిన విషయాన్ని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలుజీర్ణించుకోలేకపోతున్నారు అందుకే పినపాక నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన పాయం వెంకటేశ్వర్లు కి సంపూర్ణ మద్దతును ఇవ్వడం జరిగింది. పినపాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు వట్టం నారాయణదొర అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు వాసిరెడ్డి చలపతిరావు, గల్లా నాగభూషయ్య, సర్పంచ్ బచ్చల భారతి, కంచేటి వెంకటేశ్వరరావు, బూర్గంపాడు మండల అధ్యక్షులు తాళ్లూరు జగదీశ్వరరావు, మండల అధ్యక్షులు, దొడ్డి కృష్ణ, పాక మండల అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, కరకగూడెం మండల అధ్యక్షులు సిరి శెట్టి కమలాకర్, గుండాల మండల అధ్యక్షులు తోలెం సాంబయ్య, ఆళ్ళపల్లి మండల అధ్యక్షులు సత్య మోజు పరమేశ్వర చారి, అశ్వాపురం మండల కార్యదర్శి టిడిపి వాసు, కరిమునిషా బేగం, టి ఎన్ టి యు సి కరి రాజేదర్, తెలుగు యువత నాయకులు మల్లెటి లోకేశ్ , మానుకొండ రఘురాం, పవన్ చౌదరి, కృష్ణ, బచ్చల సుమేష్, ప్రవీన్ సీనియర్ నాయకులు ఇల్లెందుల నరసింహులు , అప్పారావు యార్లగడ్డ రాజా, పుసులూరి చందర్రావు, మద్దెల భద్రయ్య, చప్పిడి సుబ్రహ్మణ్యం, రామారావు, దారపు నేను హరి, అనేకమంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమస్యలు పరిష్కరిస్తాం

### బిసివై పార్టీ అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్




**భద్రాచలం, నవంబర్ 19 (మనం న్యూస్ ):** భద్రాచలం పట్టణంలో నె లకొన్న అపరిస్క ృత సమస్యల పరిష్కారం కోసం భారత చైతన్య యువజన పార్టీ కి ఓటు వేసి గెలిపించాలని భద్రాచలం నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్ అన్నారు. అనేక పార్టీల నాయకులను ఈ ప్రాంతంలో గెలిపించిన ఇక్కడున్న ఏ సమస్యలు కూడా పరిష్కారం చేయలేకపోయారని, అభివృద్ధి శూన్యమని ఆయన విమర్శించారు. భద్రాచలం నియోజకవర్గం లో సాగునీటి ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో నిర్మించి పంట పొలాలకు నీరు అందించలేని దౌర్భాగ్యపు పరిస్థితుల్లో భద్రాచలం శాసనసభ్యులుగా పనిచేసిన వారు ఉన్నారని, మరోసారి భద్రాచలం నియోజకవర్గ ప్రజలకు అనేక హామీలను గుప్పిస్తూ మరలా ఈ ప్రాంత ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమయ్యారని ఆయన మండిపడ్డారు. భద్రాచలం చుట్టుపక్కల నియోజకవర్గాలలో పర్యటించే ముఖ్యమంత్రి కెసిఆర్, కేటీఆర్ , టిఆర్ఎస్ నాయకులు భద్రాచలం మొహం చూడడానికి కూడా ఎందుకు ఆలోచిస్తున్నారని ఆయన అన్నారు. భద్రాచలం ప్రాంత సమస్యలు పట్టవు కానీ ప్రజల ఓట్లు మాత్రం కావాలనే చిల్లర రాజకీయాలు చేయడం సరైనది కాదని, ఏ పార్టీ అధికారంలో ఉన్న ప్రజల సమస్యలే పరిష్కారంగా పనిచేయాలని ఆ విధంగా ఏ ఒక్కరు కృషి చేయకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నియోజకవర్గం 50 సంవత్సరాల వెనక్కి నెట్టబడిందని, చిత్తశుద్ధి లేని పాలకులు, నాయకులను ఈ ప్రాంత ప్రజలు ఎన్నుకోవడం వల్లనే ఈ సమస్య ఉత్పన్నమవుతున్నదన్నారు. సమ సమాజ స్థాపన కోసం ఏర్పడిన భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో దళిత, గిరిజన, ముస్లిం, మైనారిటీ, అగ్రవర్ణ పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చే విధంగా పార్టీ మేనిఫెస్టో బి సి వై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న అపరిష్క ృత సమస్యల పరిష్కారం కోసం బీసీవై పార్టీని గెలిపించి సమస్యలు పరిష్కరించుకునేందుకు ప్రజలు తమ అమూల్యమైన ఓటును 7 వ నెంబర్ లో ఉన్న చెరుకు రైతు గుర్తుపై వేయాలని ఆయన కోరారు.

## రేగా గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం



**కరకగూడెం, నవంబర్ 18 (మనం న్యూస్)**:కరకగూడెం మండలంలోని రఘునాధపాలెం, తుమ్మలగూడెం గ్రామ ఎంచాయతీ పరిధిలోని నర్సంపేట కాలనీ, వెంకట్రాంపురం, బర్లగూడెం, రఘునాధపాలెం, తుమ్మలగూడెం,గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కరకగూడెం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల,సోమయ్య ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కర్యాక్రమాన్ని ఉదేశించి అయన మాట్లాడుతూ.కారు గుర్తుకు ఓటువేసి అధిక మెజారిటీ తో గెలిపించాలని, బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్నా అభివృద్ధి సంక్షేమ పథకాలను రైతుబంధు, రైతు బీమా, రైతు రుణమాఫీ,24 గంటల కరెంటు,గృహలక్ష్మి, షాదిముబారక్, ఆసరా పెన్షన్లు,కుల వృత్తులకు ఆర్థిక సాయం, చేపల పంపిణీ సిసి రోడ్లు,బ్రిడ్జిలు, దళిత బంధు,రూపాయి కిలో బియ్యం,బతుకమ్మ చీరలు, పెన్షన్లు,ఇలాంటి మరెన్నో పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరకగూడెం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుల.రావుల సోమయ్య.కరకగూడెం బూత్ ఇంచార్జి. చిట్టి సతీష్ కుమార్. ఎస్సీ సెల్ అధ్యక్షులు. నిట్ట.ఏడుకొండలు సీనియర్ నాయకులు రావుల కనకయ్య,సీనియర్ నాయకులు రేగా సత్యనారాయణ సోషల్ మీడియా అధ్యక్షులు చిట్టిమల్ల,ప్రవీణ్ సోషల్ మీడియా వారియర్ గిద్దె సాయికిరణ్,స్థానికులు,తదితరులు పాల్గొన్నారు.

# నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలోని పోలింగ్ స్టేషన్లు ను సందర్శించిన డిఎస్పి

**అశ్వాపురం, నవంబర్ 18 (మనం న్యూస్)** : మండలంలోని నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లోని మారుమూల ఏజెన్సీ గ్రామాలైన తుమ్మలచెరువు, గొందిగూడెం , వెంకటాపురం గ్రామాల్లో గల పోలింగ్ స్టేషనులను మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా డిఎస్పి రాఘవేంద్రరావు మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంత్రం నివాసం



ఉంటున్న ఆయా గ్రామాల ప్రజలు రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని, ఎటువంటి అపోహాలకు గురి కావొద్దని, ఏ రాజకీయ పార్టీలైన ప్రలోభ పెట్టిన ప్రలోభాల గురి కావద్దని శాంతియుతమైన, స్వేచ్ఛ వాతావరణంలో మీ ఓటు హక్కు వినియోగించుకోవచ్చని మీకు ఎల్లప్పుడూ పోలీస్ శాఖ మీకు అండగా ఉంటుందని ఎవరు కూడా ఎటువంటి భయభ్రాంతులకు గురి కావద్దని అత్యవసర పరిస్థితిలో 100 నెంబర్ కు డయల్ చేసి పది నిమిషాల్లో మా పోలీస్ సిబ్బంది మీ వద్ద ఉంటుందని ఆయన వారికి సూచించారు ఈ కార్యక్రమంలో అశ్వాపురం సిఐ రవీందర్, అశ్వాపురం ఎస్ఐలు సురేష్ , తిరుపతిరావు సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కి నలుగురు వార్డ్ మెంబర్లు రాజీనామా

**ఆళ్లపల్లి, నవంబర్ 18 (మనం న్యూస్)**: గత ఐదు సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీతో నడుస్తూ పార్టీలో ఉంటున్న సరైన గుర్తింపు దక్కట్లేదని నలుగురు వార్డ్ మెంబర్లు సహా పలువురు బిఆర్ఎస్ పార్టీకి శనివారం



రాజీనామా చేశారు. మర్కోడ్ ఉపసర్పంచ్ కుర్రకమల తనతో పాటు సుద్దరేవు గ్రామానికి చెందిన 6వ వార్డు సభ్యులు పాల్వంచ అన్నపూర్ణ, 3వ వార్డు సభ్యులు వగలబోయిన సతీష్, 10వ వార్డు పడిగ రామారావు, తో సహా పార్టీ నాయకులు యాసరపు కృష్ణబాబు, కుర్ర ఎల్ల గౌడ్, బూరుగడ్డ గోవర్ధన్, పగలబోయిన లాలు బాబు, తాళ్లపల్లి రంజిత్, గీత తదితరులు పార్టీకి రాజీనామా చేయడం జరిగింది.

# విద్యార్థుల సామాజిక అభివృద్ధికి తొలి మెట్టు

**మణుగూరు, నవంబర్ 18 (మనం న్యూస్)** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ నిర్వహించే స్కూల్ విద్యార్థుల కొరకు తొలిమెట్టు కార్యక్రమం పాఠశాల విద్యార్థులకు సామాజిక సేవ రంగాన్ని పరిచయం చేస్తుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి



శ్రీనివాస్ అన్నారు. అందుకోసమని డిగ్రీ కళాశాల విద్యార్థులను ప్రతి శనివారం వాలంటీర్లుగా ప్రతి కళాశాలకు పంపి వారికి సామాజిక సేవ పట్ల అవగాహన కార్యక్రమం కలిగించే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, దాంట్లో భాగంగానే ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ బి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తొలి మెట్టు కార్యక్రమంలో డిగ్రీ కళాశాల విద్యార్థులు అనేక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు సామాజిక సేవా అంశాలపై అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మరియు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ జూపూడి అనిల్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ మహమ్మద్ అబ్దుల్ కరీం, డాక్టర్ అనురాధ, డాక్టర్. రమేష్ బాబు డాక్టర్ పి. భాస్కరరావు, సాంబమూర్తి, నాగిరెడ్డి, జబ్బార్, సతీష్, స్రవంతి, సువర్ణ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మేడిదపల్లి లో బిఆర్ఎస్ మేనిఫెస్టోను.. ప్రజల్లోకి తీసుకెళ్తూ విస్తృత ప్రచారం

**తిరుమలాయపాలెం, నవంబర్ 18 (మనం న్యూస్)**: సార్వత్రిక ఎన్నికలలో భాగంగా తిరుమలాయ పాలెం మండలం మేడిదపల్లి గ్రామంలో పాలేరు బిఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మేడిదపల్లి గ్రామ సర్పంచ్ బండ్ల విజయ సురేష్ ఆ



పార్టీ కార్యకర్తలతో కలిసి గడపగడపకు తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతోపాటు 2023 బిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలతో వివరించి చెబుతూ ముచ్చటగా మూడోసారి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలి అంటే కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరెడ్డి లచ్చిరెడ్డి రాంపొంగు ఉప్పలయ్య అనిల్ బండ్ల గోపి వరిగడ్డి వీరన్న ఈ అనిల్ అప్పయ్య బోయిన ఉపేందర్ రాజు సురేష్ రమేష్ గోపి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశా..ఆశీర్వదించండి

## పినపాక బిఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు

**గుండాల, నవంబర్ 18 (మనం న్యూస్ )**: పినపాక నియోజకవర్గంలో అభివృద్ధి చేశానని మరోసారి ప్రజలు ఆశీర్వదించి అఖండ మెజార్టీతో గెలిపించాలని, ప్రజలను కోరారు బిఆర్ఎస్ పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు శనివారం గుండాల మండల వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించారు మామ కన్ను, తూరుబాక, ముక్తాపురం ,పడుకొని గూడెం, జగ్గయ్య గూడెం ,లక్ష్మి పురం ,చీమల గూడెం ,లింగగూడెం రోళ్లగడ్డ ,దేవలగూడెం, నరసాపురం గుండాల ,గలభ ,వెన్నెల బైలు, చెంబుని గూడెం, చెట్టు పల్లి గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం , గుండాల సెంటర్ రోడ్ షోలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరాయని తెలంగాణ రాష్ట్రం అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని తెలిపారు తెలంగాణ ప్రజలు ముఖ్యమంత్రి గా కేసీఆర్ ను మూడోసారి గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వం మాటలు చెప్పే ప్రభుత్వం కాదు ప్రభుత్వం చెప్పింది చేసి చూపించే ప్రభుత్వం అని అన్నారు రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు రైతుబంధు ఆసరా పెన్షన్ పెంపుదల గ్యాస్ సిలిండర్ 400 రూపాయలకు ఇస్తూ పేదలకు గృహ లక్ష్మి పథకం ద్వారా ఇల్లు కట్టించే బాధ్యత తీసుకున్న ఏకైక





ప్రభుత్వం అని ఆయన కొనియాడారు అత్యధిక మెజార్టీతో తమ అమూల్యమైన ఓటు వేసి ప్రజలు గెలిపించాలని కోరారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్ గుండాల మండల అధ్యక్షుడు తెల్లం భాస్కర్, అధికార ప్రతినిధి తిరుక్కుల్లోరి రాము, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు మోకాళ్ళ వీరస్వామి, గడ్డం వీరన్న ,యువజన విభాగం అధ్యక్షులు అజ్జు ,గడ్డం రమేష్, నిట్ట రాములు, పూణెం రాంబాబు, లక్ష్మీనారాయణ, ప్రభాకర్ ,అనిల్ గుర్రం రాములు, వట్టం రవి ,రవీందర్ రెడ్డి , మహేందర్, లాలయ్య ,మహేందర్, గంగాధర నాగన్న, భూపల్లి లలితా, సమ్మక్క కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్‌కు ఓటుతోనే బుద్ధి చెప్పాలి :అడబాల

**భద్రాచలం ,నవంబర్ 19 (మనం న్యూస్ )** : భద్రాచలం జగదీష్ కాలనీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారీ స్థాయిలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ యువ నాయకులు పొదెం మధుచంద్ర పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్దేశించే సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడబాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భద్రాచల ప్రజల సమస్యలపై ఏనాడూ స్పందించిని పార్టీ ఏదైనా ఉంది అంటే బిఆర్ఎస్ పార్టీ. భద్రాచల ప్రజలకు మాయ మాటలు చెప్పడం బూటకపు హామీలు ఇవ్వడం తప్ప చేసిందేమీ లేదు. కనీసం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణానికి పట్టువస్త్రాలు తలంబ్రాలు తేకుండ భద్రాచల నియోజకవర్గ ప్రజల ఆత్మ అభిమానంపై దెబ్బ కొట్టింది ఈ బిఆర్ఎస్ పార్టీ. భద్రాచల ప్రజల నమ్మకాన్ని నిలబెట్టి డబ్బు ,అధికారాన్ని కాదనుకొని భద్రాచల ప్రజల నమ్మకమే నాకు ముఖ్యం అని ప్రతిపక్షంలో నిలిచిన నాయకుడు పొదెం వీరయ్య , కనుక విలువలు కలిగిన విలువైన నాయకున్ని అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని ప్రార్థన.ఈ కార్యక్రమంలో సిపిఐ, టిడిపి నాయకులు,భద్రాచలం పట్టణ అధ్యక్షులు సరేల నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ



ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరియాల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు ముత్తవరపు శ్రీనివాస్ , రావుల అనిల్ కుమార్, రాయపూడి జయకర్ , బత్తుల జీవన్, నూకల కిరణ్ కుమార్, జక్కుల నరసింహ. కేసుపాక రమేష్ , కంచు చెన్న కేశవలు , వడే జగదీష్ , సడియం వెంకట్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తరుణ్ మిత్ర, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సుధీర్ కుమార్, వెంకటేష్, యేసు రెడ్డి , శ్యాము, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాసమల్ల రాము, మహిళ నాయకులు జయ, జానకి, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరల్ కప్ లో ఇండియా గెలుపు కోరుతూ

# రామాలయంలో ప్రత్యేక పూజలు

**భద్రాచలం ,నవంబర్ 19 (మనం న్యూస్ )**: అహ్మదాబాద్ వేదికగా ఆదివారం జరగనున్న వరల్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్ లో ఇండియా జట్టు ఆస్ట్రేలియా పై గెలుపొంది వరల్ కప్ సాధించాలని కోరుతూ నెహ్రూ క్రికెట్ కప్ ఆర్గనైజింగ్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం భద్రాచలం రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 11 కొబ్బరికాయలు కొట్టి భద్రాద్రి రామున్ని ఆరాధించారు. రామాలయం ముఖ్య అర్చకులు ఇండియా జట్టుకు ఆశీర్వచనాలు అందజేశారు.ఈ సందర్భంగా నెహ్రూ కప్ జాతీయస్థాయి క్రికెట్ టోర్నమెంట్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి మాట్లాడుతూ... భారత



జట్టు ఆస్ట్రేలియాపై అఖండ విజయం సాధించి, మూడవసారి వరల్ కప్ సాధించాలని కోరుతూ భద్రాద్రి రామాలయంలో ప్రత్యేక పూజలు చేశామన్నారు. ఈ మ్యాచ్ లో ఆద్యాంతం భారత జట్టుకు భద్రాద్రి రాముని దీవెనలు ఉండాలని, ప్రత్యేకంగా రామున్ని ఆరాధించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ జాతీయస్థాయి టోర్నమెంటు నిర్వాహకులు మడిపల్లి నాగార్జున, గుమ్మలూరి శ్రీనివాసరావు, కుంచాల సదానందం ( సిద్దు ), ప్రసాద్, రేపాక రామారావు,పాలెపు రామకృష్ణ, ఆదినారాయణ, రంజిత్ ఆనంద్, గూడూరు అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## నాసా కిడ్స్ వితరణ



**మహబూబాబాద్ నవంబర్ 18 (మనం న్యూస్)** మహబూబాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో శనివారం నాసా కిట్స్ వితరణ కార్యక్రమం చేపట్టారు. స్థానిక కృష్ణ కాలనీ లో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో నాసా ప్రాజెక్టులో నిమగ్నమైన విద్యార్థినీ విద్యార్థులకు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు ఫిజిక్స్ విభాగంలో పీహెచ్డీ పొందిన ఆర్ వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన నాసా కిట్స్ వితరణ కార్యక్రమంలో భాగంగా టీషర్ట్స్,నోట్బుక్, పెన్ మరియు బ్యాడ్జి అందించి ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేణుగోపాల్ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలలో విద్యార్థిని విద్యార్థులు ఇతోదికంగా కృషిచేసి ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తద్వారా భారతదేశ కీర్తిని విస్తరింప చేయాలని ఆయన అభిలాషించారు. నాసా ప్రాజెక్ట్ లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులను వారి సృజనాత్మకతను వెలికి తీసే విధంగా చైతన్య యాజమాన్యం చేస్తున్న కృషిని కొనియాడారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ విద్యార్థి దశలోనే పిల్లల్లో శాస్త్రీయ, జాతీయ, దృక్పథాన్ని పెంపొందించడంలో శ్రీ చైతన్య స్కూల్ ముందుంటుందని తెలిపారు. పాఠశాల శ్రీ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య మేడం, డీజి ఎం చేతన్ , కృష్ణారావు , డీన్ లక్ష్మీనారాయణ గారు, నాసా ఇంచార్జ్ శివ కిషోర్, కాశి విశ్వనాథ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును బాధ్యతగా ఉపయోగించుకుందాం




**మహబూబాబాద్ నవంబర్ 18(మనం ప్రతినిధి) :** ఓటు హక్కు సామాజిక బాధ్యతగా గుర్తుంచుకొని ప్రతి ఒక్కరం వినియోగించు కోవాలని ఎన్నికల అధికారి అదనపు కలెక్టర్ డేవిడ్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద భారత ఎన్నికల కమిషన్ ఆదేశం ప్రకారం నిర్వహిస్తున్న ఓటర్ల చైతన్యం అవగాహన కార్యక్రమంలో స్వీప్ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన బెలూన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ... ఓటు హక్కు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని భారత ఎన్నికల కమిషన్ విస్తృత ప్రచారం చేపట్టిందని అందులో భాగంగానే బెలూన్ ఏర్పాటుచేసి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నదే రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉద్దేశంగా పేర్కొన్నారు. ఓటు వేయడం సామాజిక బాధ్యతగా గుర్తుంచుకోవాలన్నారు. ఎన్ని పనులు ఉన్నా నవంబర్ 30వ తేదీన స్థానిక సెలవు ప్రకటించినందున ఓటు హక్కు వినియోగించుకొని 100% ఓటింగ్ నమోదయ్యేందుకు కృషి చేయాలన్నారు. పట్టణాలలో ఓటింగ్ శాతం తగ్గిందని అది పెంచేందుకు స్వీప్ కార్యక్రమాలను చేపట్టి ర్యాలీలు నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరికి అవగాహన పరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డి ఓ సన్యాసయ్య జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటర్ కి సమాచార స్లిప్పు అందాలి



**మహబూబాబాద్, నవంబర్ 18(మనం ప్రతినిధి) :** ప్రతి ఓటర్ కు ఓటర్ సమాచార స్లిప్పు అంది తీరాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక ఆదేశించారు. శనివారం మహబూబాబాద్ మండలంలోని ఆమనగల్ శనిగపురం గ్రామాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సందర్శించి పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ బిఎల్ఓ ను ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ తీరును అడిగి తెలుసుకున్నారు. ఓటర్ స్లిప్ ను ఇతరులకు ఇవ్వరాదని నేరుగా ఓటర్కే అందాలన్నారు.పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ వీల్ చైర్స్ రాంపులు నీటి సదుపాయం మరుగుదొడ్లు విద్యుత్ సౌకర్యం వంటివి తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు వెబ్ కాస్టింగ్ ఉన్నందున సీసీ కెమెరాలు ఏర్పాటుకు త్రీ పిన్ ప్లగ్ ను కూడా ఏర్పాటు చేయాలన్నారు. కాంపౌండ్ లేని పోలింగ్ కేంద్రాలకు భారీ కేడ్ చేయించాలని భద్రత పెంచాలన్నారు. కలెక్టర్ వెంట మహబూబాబాద్ తాసిల్దార్ సహాయ రిటర్నింగ్ అధికారి భగవాన్ రెడ్డి ఎంపీడీవో సెక్టోరియల్ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మొద్దు

### బిఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తొర్రూరు నవంబర్ 18: (మనం న్యూస్ ) :** కాంగ్రెస్ చెప్పే మాయ మాటలు ప్రజలు నమ్మొద్దని బి.ఆర్.ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం మండలంలోని గుడిబండ తండా నాంచారి మడూరు పెద్ద మంగ్య తండ ,టీక్యా తండా, వెంకటాపురం, అమర సింగ్ తండా, దుబ్బ తండ, హరిరాల, కర్కాల గ్రామాలలో గడప గడపకు పల్లె పల్లెకు దయన్న ప్రచారంలో భాగంగా మహిళలు బోనాలు, బతుకమ్మలతో మరియు కళాకారులు పాటలు, డోలు వాయిద్యాలతో ఆనందోత్సవాల మధ్య ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ గత 70 సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేయలేదని, కొట్లాడి సాధించిన రాష్ట్రములో కేసిఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను ఆదరించారన్నారు. రైతులకు రైతుబంధు, రైతు రుణమాఫీ ,పండించిన ధాన్యం గిట్టుబాటు ధరకు కొనుగోలు, వృద్ధాప్య, వితంతు ,వికలాంగుల ,మరియు బీడీ కార్మికుల, చేనేత కార్మికుల పెన్షన్లను అందించి పేద ప్రజలను ఆదుకున్న మంచి మనసున్న కేసీఆర్ అని అన్నారు. అంతేకాకుండా తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత కూడా కేసీఆర్ కే దక్కుతుందన్నారు. గ్రామాలలో గతంలో పట్టించుకున్న నాధుడే లేదని ప్రస్తుతం గ్రామాలలో సిసి రోడ్లు సైడ్ కాలువలు సెంటర్ లైటింగ్ చేపట్టామన్నారు. పాలకుర్తి నియోజకవర్గం గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని ప్రస్తుతం అన్ని గ్రామాలను అభివృద్ధి పదములో నడుపుతున్నానన్నారు. తెలంగాణ రాష్ట్రం లో మిషన్ కాకతీయ మిషన్, భగీరథ ,కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి, షాదీము ముబారక్, తదితర సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరవేశామని అన్నారు. నా సొంత డబ్బులతో మహిళలకు కుట్టు మిషన్ ట్రైనింగ్ ఇప్పించి కుట్టు మిషన్ అందజేశానని వారికి ఉద్యోగాలు ఇవ్వబోతున్నానని అన్నారు. యువత డ్రైవింగ్ లైసెన్స్ లేక ఇబ్బందులకు పడుతున్నారని వారికి కూడా డ్రైవింగ్ లైసెన్స్ నా సొంత ఖర్చులతో ఇచ్చాను అన్నారు. కరోనా సమయములో ప్రజలకు ఇంటింటికి నిత్యవసర సరుకులను అందజేశానని అలాగే ఆనందయ్య మందు మరియు కరోనా 200 మందికి రెమిడీషన్ అందజేసి వారిని కాపాడుకున్నానన్నారు. కాంగ్రెస్ పరిపాలన చేసే రాష్ట్రంలో పెన్షన్ 600 ఇస్తున్నారని , కరెంటు ఐదు గంటలే ఇస్తున్నారు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం 24 గంటల కరెంటు అందిస్తున్నామన్నారు. నన్ను గెలిపిస్తే పాలకుర్తి నియోజకవర్గాని అన్ని విధములుగా అభివృద్ధి చేసి రాష్ట్రములోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్, మండల బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభివృద్ధి మోడీ ధ్యేయం

### పాలకుర్తి నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి లేగా రామ్మోహన్ రెడ్డి



**తొర్రూర్ నవంబర్18 (మనం న్యూస్ ) :** బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ప్రధాని మోడీ అహర్నిశల కృషి చేస్తున్నారని బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి లేగా రాం మోహన్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఫత్తేపురం, మాటేడు, పోలేపల్లి,సోమారం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది.ఈసందర్భంగా బీజేపీ అభ్యర్థి లేగా రాం మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రదాని నరేంద్ర మోడీ పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తూ పేదల పక్షపాతి గా మారిపోయాడు అని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మోడీ క్రృషి చేస్తున్నారని తెలిపారు.తెలంగాణ కు బీజేపీ నేతృత్వంలో బీసి ని ముఖ్యమంత్రి చేస్తామని హామీ ఇచ్చిన మోడీ ,గత నలభై ఏళ్లుగా పోరాటం చేస్తున్న ఎస్సీ వర్గీకరణ కోసం క్రృషి చేస్తానని హామీ ఇచ్చారని, మోడీ నేతృత్వంలో సామాజిక న్యాయం జరుగుతుందని తెలిపారు. మహిళా బిల్లు విషయంలో నలబై ఏళ్లుగా కొనసాగుతున్న అనిశ్చితి కి పార్లమెంటు లో ఆమోదం తెలిపి చారిత్రక నిర్ణయం తీసుకున్నారన్నారు. తెలంగాణకు తొమ్మిది ఏళ్ళలో తొమ్మిది లక్షల కోట్లు మంజూరు చేసి తెలంగాణ సమగ్రాభివృద్ధి కి క్రృషి చేస్తున్నారని,మోడీ ప్రతినిధి గా పాలకుర్తి నియోజకవర్గంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, పాలకుర్తి లో కమలం జెండా ఎగురవేయడం ఖాయమన్నారు.పాలకుర్తి ప్రజలు స్థానికులకే పట్టం కట్టే స్థానికేతరులైన బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను చిత్తు చిత్తుగా ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ ప్రచారంలో బీజేపి రూరల్ మండలం అద్యక్షుడు బొచ్చు సురేష్, తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్, ఎస్సీ మోర్చా మహాబాద్ పార్లమెంటు ఇంచార్జీ అలిసేరి రవిబాబు,శక్తి కేంద్రం ఇంచార్జీ లు , బూత్ అద్యక్షులు పైండ్ల రాజేష్,బొల్లం సాయి,కాగు నవీన్,సంతోష్,రాజు, నరేష్, కార్తీక్,జనసేన నాయకులు వెల్తూరి నగేష్, కొండ్లే ఉమేష్,జలకం శివ, తదితరులు పాల్గొన్నారు.

# యువత దేశభక్తి చాటుకునే సమయం ఆసన్నమైనది




**మహబూబాబాద్ నవంబర్ 18(మనం ప్రతినిధి):-** యువత ఓటు హక్కును వినియోగించుకొని నవ సమాజాన్ని నిర్మించుకునే లా దేశభక్తి చాటుకునే సమయం ఆసన్నమైనదని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక యువతకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఐ డి ఓ సి లోని కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటుచేసిన స్వీప్ కప్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ తోపాటు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక పాల్గొని క్రీడల్లో గెలుపొందిన యువతీ యువకులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందన్నారు భావి భారత పౌరులని నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఒక స్నేహితుడిగా విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. తాత్కాలిక తాయిలాలకు ప్రలోభాలకు గురికారాదని ఉజ్వల భవిష్యత్తును కల్పించే ఎన్నికలను సవాల్ గా తీసుకోవాలని 100% ఓటింగ్కు బాసటగా నిలవాలన్నారు. యువ జాతి నిర్మాణ నేతలని ఉజ్వలమైన భవిష్యత్తును అందించే సమాజాన్ని మనమే నిర్మించుకోవాలన్నారు. తాత్కాలిక తాయిలాలకు అందమైన భవిష్యత్తును కోల్పోరాదన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన కబడ్డీ వాలీబాల్ తగ్గ ఫర్ క్రీడలలో విన్నర్స్ కు రన్నర్స్ కు బహుమతులు అందించి గెలుపు ఓటములు కాదని పాల్గొనటమే ప్రధానమని చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్ డిఆర్డిఏ పిడి సన్యాసయ్య జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్ జిల్లా యువజన క్రీడల అధికారి అనిల్ కుమార్ జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ పీఈటీలు యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల నిర్వహణను పకడ్బందీగా చేపడుతున్నాం




**మహబూబాబాద్, నవంబర్ 18 (మనం ప్రతినిధి ):** ఎన్నికల విధుల ను పకడ్బందీగా చేపడుతున్నామని ఎన్నికలను సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు కూడా సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక విజ్ఞప్తి చేశారు. శనివారం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని ఎన్నికల విధుల నిర్వహణ తీరును జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ అదనపు కలెక్టర్ డేవిడ్ లతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పాతికేయలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నో పటిష్టంగా అమలు పరచడంలో సి విజిల్ యాప్ ను వినియోగించుకోవాలని కోరారు అదేవిధంగా ఎన్నికల వ్యయ ఖర్చులపై అధికారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు రాలేని పరిస్థితుల్లో ఉన్న 80 సంవత్సరములు దాటిన వయోవృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి నుండి ఓటు హక్కు వినియోగించుకునేందుకు 101 డోర్నకల్ నియోజకవర్గంలో 526 మంది, 102 మహబూబాబాద్ నియోజకవర్గంలో 471 మంది మొత్తంగా 997 మందికి అవకాశం కల్పించామన్నారు. ఈనెల 16వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఓటర్ సమాచార స్లిప్పులను పంపిణీ చేపట్టి నేరుగా ఓటర్లకే అందజేస్తున్నామని ఆ స్లిప్పులో ఫోటో ఉండదని కేవలం క్యూఆర్ కోడ్ ద్వారా సీరియల్ నెంబరు పోలింగ్ కేంద్రం నియోజకవర్గం పేరు తెలుస్తాయని తద్వారా ఓటు వేసుకోవడం సులభతరం అవుతుందన్నారు. ఓటు హక్కు ఉన్నట్లయితే ఓటర్ సమాచార స్లిప్పును తెచ్చుకొని 12 గుర్తింపు కార్డులలో ఏదైనా గుర్తింపు కార్డును ఒకదానిని తెచ్చుకొని ఓటు హక్కును వినియోగించుకోవచ్చు అన్నారు. ఓటర్ సమాచార స్లిప్పు కేవలం సమాచారం ఇచ్చేందుకేనని ఓటు వేసేందుకు గుర్తింపు కార్డు కాదని తెలియచెప్పారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్టర్ ను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, ఓటర్ సమాచార స్లిప్పులతో పాటుగా సి విజిల్ యాప్ గైడ్ ను కూడా అందిస్తున్నామని తెలియజేస్తూ సి విజిల్ యాప్ ద్వారా ప్రజలు స్పందించగలిగితే ఎన్నికలలో అక్రమాలకు తావు ఉండదని నియంత్రణలో ఉంచగలుగుతామని తెలియ చెప్పారు. మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గంలలో ఈనెల 23, 24, 25 తేదీలలో హోమ్ ఓటింగ్ చేపడుతున్నట్లు తెలియజేశారు. హోమ్ ఓటింగ్ పారదర్శకతను చాటుకునేందుకు జవాబుదారితనంగా పనిచేసేందుకు ప్రతి హోమ్ ఓటింగ్ టీం లో ఇద్దరు అధికారులలో ఒకరు ప్రోసిడింగ్ ఆఫీసర్ తో పాటు వారికి సహాయకారిగా మరొక అధికారి ఉంటారని, అదే విధంగా సెక్యూరిటీ కొరకు పోలీసు అధికారి, వీడియో గ్రాఫర్ లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీరంతా ఒక వాహనంలో ఇంటికి చేరుకొని హోమ్ ఓటర్ తన ఓటు హక్కు వినియోగించుకునేలా పనిచేస్తారన్నారు.

జిల్లాలో డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాలలోని 348 లొకేషన్ లలో 539 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు . అందులో 60 శాతం వెబ్ కాస్టింగ్ చేస్తున్నామని, 38 శాతం పోలింగ్ కేంద్రాల్లో బయట కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు మొత్తంగా 4508 సీసీ కెమెరాలు పోలింగ్ కేంద్రాలలో ఉంటాయన్నారు. నియోజకవర్గాల వారీగా 101 డోనకల్ నియోజకవర్గం లో 36 రూట్స్ 102 మహబూబాబాద్ నియోజకవర్గంలో 30 రూట్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



## ఒక్క ఓటు మన భవితకు మార్పువంటిది: ఎంపిడిఓ రవీందర్

**గార్ల, నవంబర్ 18(మనం న్యూస్) :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని ఒక్క ఓటు మన భవితకు మార్పువంటిదని గార్ల మండల ప్రజా పరిషత్ అధికారి రవీందర్ అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు స్వీప్ ప్రచారంలో భాగంగా శనివారం ఓటర్ల చైతన్యం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తొలుత మసీదు సెంటర్ నుండి ప్రైవేట్ ప్రభుత్వ స్కూల్ విద్యార్థులు ప్లకార్డులు పట్టుకొని ఓటు వేయండి నిజమైన పౌరులుగా ఉండండి ఒక్క ఓటు మన భవితను మార్చేస్తుంది ఓట్ కరో భారత్ నిర్మాన్ కరో మీ ఓటు మీ హక్కు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ గార్ల పట్టణ పురవీధుల గుండా స్థానిక నెహ్రూ సెంటర్ వరకు ఓటర్ అవగాహన ర్యాలీ చేపట్టి అంగన్వాడి వైద్య సిబ్బంది పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు.అనంతరం ఎంపీడీవో రవీందర్ డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ఎస్ఐ వెంకన్న ప్రిన్సిపాల్ గోవిందరావు లు మాట్లాడుతూ సమాజంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని ఎన్నికల సమయంలో ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కును స్వేచ్ఛగ వినియోగించుకోవాలని, దేశ భవిష్యత్ ఓటు హక్కు కలిగిన ప్రతీ ఒక్కరి చేతుల్లో ఉందని, ప్రతీ ఒక్కరు ఓటు హక్కు పై అవగాహన పెంచుకొని తప్పకుండా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రజిని కార్యదర్శులు కుమారస్వామి, కుమార్ ,కిషన్, అభిలాష్, కిరణ్, నరసింహ ,వెంకటేశ్వర్లు, మంగిలాల్, క్రాంతి, లలిత, ఎపీఓ సజన్ స్వరూప్,పిఆర్ ఏఈ కిషోర్, పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ రవీందర్ హెడ్ కానిస్టేబుల్ బాలకృష్ణ, శ్యామ్ ,వైద్య సిబ్బంది రాధాకృష్ణ ,ఇస్మాయిల్, పద్మ ,అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు వివో ఏలు ఏఎన్ఎంలు వివిధ ప్రైవేటు ప్రభుత్వ విద్యాసంస్థల ఉపాధ్యాయులు శివ, రామచంద్రు, కాలేజీ లెక్చరర్స్ రవీందర్, సోమన్న, విద్యార్థిని విద్యార్థులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నేటి కెటిఆర్ రోడ్ షోను జయప్రదం చేయండి

**గార్ల, నవంబర్ 18 (మనం న్యూస్) :** నేడు ఇల్లందు పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే హరిప్రియ హరిసింగ్ నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పాల్గొనే రోడ్ షోను విజయవంతం చేయాలని ఇల్లందు నియోజకవర్గ నాయకులు టేకులపల్లి జడ్పిటిసి ప్రవీణ్ నాయక్ కోరారు.శనివారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ నమ్ముకొని నియోజకవర్గంలో కాపాడుకుంటు వస్తున్న నాయకులను అధిష్టానం విస్మరించి పార్టీని మోసం చేసి డబ్బు పలుకుబడి ఉన్న వ్యక్తులను అభ్యర్థులుగా ప్రకటించడం తమను చాలా మనోవేరదనకు గురిచేసిందని అందేకే కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. నేడు ఇల్లందు పట్టణంలో కెటిఆర్ రోడ్ షోలో గార్ల మండల బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు,గ్రామ శాఖల అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రాంచంద్రు నాయక్,ఇల్లందు మండల జడ్పిటిసి ఉమాదేవి, గార్ల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, ఎంపీపీ శివాజీ చౌహాన్, ఎంపిటీసి శీలంశెట్టి రమేష్, రైతుబంధు మండల అధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ వివిధ గ్రామ పంచాయతీల సర్పంచ్ లు ఎంపిటీసిలు తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ కండువ కప్పుకున్న 70 కుటుంబాల ముదిరాజులు

**గార్ల, నవంబర్ 18(మనం న్యూస్) :** గార్ల మండల పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ సమక్షంలో శనివారం హనుమంతుని గుడి బజార్ ముదిరాజ్ సంఘానికి చెందిన దాదాపు 70 కుటుంబాలు వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి వడ్లమూడి దుర్గాప్రసాద్ లు వారిని కాంగ్రెస్ పార్టీ కండువను కప్పి సాధరంగా ఆహ్వానించారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు ప్రజలు ఆకర్షితులైను కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని అన్నారు.డిసెంబర్ మూడు తర్వాత ఇల్లందు నియోజకవర్గంలో కోరం కనకయ్య గెలుపు ఖాయమైయిందని అటు రాష్ట్ర 70 నుండి 80 సీట్ల వరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థు గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నదని ఆయన అన్నారు.పార్టీ కండువ కప్పుకున్న వారిలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నర్రా వీరేష్, ఉపాధ్యక్షులు కుంట లక్ష్మీనారాయణ, కార్యదర్శి అరికల శ్రీనివాస్ రావు, సభ్యులు బోళ్ల కొండయ్య ,నాగటి అంజయ్య ,పిట్టల శ్రీను, కుంటా లక్ష్మి ,రాంబాయి ,గంట ఉప్పలమ్మ, బోళ్ల స్వరూప తదితరులు ఉన్నారు.

## కోరం కనకయ్య విజయానికి బంజారాల పూర్తి మద్దతు

**గార్ల, నవంబర్ 18 (మనం న్యూస్) :** దేశ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ కృషితో లబ్ధి పొందిన కృతజ్ఞతతో కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ అభ్యర్థి కోరం కనకయ్యకు సంపూర్ణ మద్దతిస్తున్నట్లు బంజారా సేవా సమితి వ్యవస్థాపక నాయకులు లాయర్ భూక్య హరినాయక్ మాజీ ఎంపిపిలు లాలు నాయక్ రూపాబాయిలు పేర్కొన్నారు. శనివారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక నెహ్రూ సెంటర్ లో మాజీ ఎంపీపీ బానోత్ అర్జున నాయక్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ కృషి ద్వారా బంజారాలు రిజర్వేషన్లను పొంది ప్రయోజనాన్ని పొందామని సంవత్సరాలు దాటిన బిఆర్ఎస్ ప్రభుత్వం గార్ల- రాంపురం పాఖాల యేటిపై ప్రాణాలు కాపాడేందుకు హై లెవెల్ బ్రిడ్జి నిర్మించకపోవడం శోచనీయమన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన స్థానిక మండల కేంద్రంలో షెడ్యూల్ ట్రైబ్స్ బాలుర కోసం వసతి గృహాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదని , ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ ఏర్పాటలు ఎందుకు గుర్తించలేదని ఆయన ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ తమకు అందించిన సేవలను గుర్తించి ఆ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య విజయ సాధనకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. సకల జనుల ఉద్యమాలను, తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసిందని మాజీ ఎంపీపీ లాలు నాయక్ పేర్కొన్నారు. నీళ్లు నిధులు నియామకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందినదని, ఉద్యోగ నియామకాల పేపర్లు లీకులు కావడంతో అభ్యర్థుల జీవితాలు అగమ్యా గోచరంగా మారాయని మాజీ ఎంపీపీ బానోత్ అర్జున ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బంజారా నాయకులు చిన్న బద్రు, చిలకబాబు, బూక్య రామ్ సింగ్, అజ్మీర గోపి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఓటేయండి

## రోడ్‌షోలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



**ఖమ్మం, నవంబర్ 18(మనం న్యూస్)::** నగరంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయాలని ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం నగరం 16, 17, 27వ డివిజన్ లో నిర్వహించిన రోడ్ షో లో పువ్వాడ పాల్గొని ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.ఇంత పెద్ద ఎత్తున మనం ర్యాలీని ఇంటింటికి తీసుకుపోతా ఉన్నాం. మీ అందరికీ కూడా నాలుగు మాటలు చెప్పాల్సిన అవసరం ఉంది..గతంలో 27 డివిజన్ 17వ డివిజన్ కలిసి ఒకటే డివిజన్ శ్రీనివాస నగర్ పెద్దగా ఉండేది... శ్రీనివాస నగర్ 3 టౌన్ ప్రాంతాల్లో వెనుకబడి ఉండే... నేడు ఖమ్మానికి ఒక ఇంటిగ్రేటెడ్ గా ఉంది. ఈ ప్రాంతం గతంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేది. ఎక్కడ కూడా సిసి రోడ్లు ఉండేవి కాదు, ఎక్కడ కూడా డ్రైన్లు ఉండేవి కావు.. నల్లా కలెక్షన్ ఉండేవి కావు, నీళ్ల సమస్య ఉండేది. కరెంటు సమస్య ఉండేది. ఇప్పుడు వాటన్నిటిని అధిగమించామన్నారు. ఇంటింటికి నల్లా ఇచ్చినం. లో ఓల్టేజ్ సమస్యను అధిగమించినం. కాలువ గట్ల మీద ప్రజలు గుడిసెలేసుకొని నివసిస్తే.. వాళ్ళకి దిక్కు దివాన లేకుండా ఉండేది.. ఇలాంటి శ్రీనివాస్ నగర్ ని గతంలో ఎంతో మంది ఇక్కడికి వచ్చి గుడిసేలేసుకొని ఉన్నా కూడా ఈ ప్రాంతం అభివృద్ధికి దూరంలో ఉండేది..ఇవ్వాళ వాళ్ళందరికి జిఓ 58 ద్వారా ఇళ్ల పట్టాలు ఇచ్చినం. వాళ్ళ ఇళ్లకు వాళ్ళనే యజమానులను చేసిన. మొదటిసారి శాసనసభ్యుడు అయినప్పుడు మి అజయన్న పట్టుబట్టి ఒకటే పెద్ద డివిజన్ కు రూ.11 కోట్ల రూపాయలు నిధులు ఇచ్చిన..గతంలో 11 కోట్లు.. మళ్ళీ దీని తర్వత 2021లో జరిగిన ఎన్నికల్లో ఈ డివిజన్ రెండుగా మారి 17, 27 డివిజన్లు అయినాయి.. 27వ డివిజన్ లో కొందరు స్వార్థం వల్ల పాపారావు ఓడిపోయారు. కార్పొరేటర్లు వేరే పార్టీకి సంబంధించిన వారైనా కూడా నేను అభివృద్ధి విషయంలో వెనక్కి తగ్గకుండా పిడిఎఫ్ రోడ్డు కానీ ఇంటిటికి నల్ల , మంచినీళ్ళు, ప్రధాన రోడ్లు ఇలా విరివిగా అభివృద్ధి చేసిన..నేను అభివృద్ధికి కామకుడిని కాబట్టి నేను 5 సంవత్సరాలు మంత్రిగా ఉన్న కాబట్టి... ఇంతటి అభివృద్ధి చేశా...ఈ ప్రాంతం ఆ ప్రాంతం అని కాదు.. ఖమ్మం మొత్తాన్ని కూడా మహానగరంగా ప్రణాళికలు చేసి అభివృద్ధి చేయగలిగిన...సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా చేసుకుని ముందుకు పోతున్నా...కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి ఖమ్మంకు కానీ శ్రీనివాస నగర్ వైపుకు కానీ తిరిగి కన్నెత్తి చూడలేదు.. తుమ్మల నాగేశ్వరావు... ఏ పెళ్లిళ్లలో లేడు. చావులో లేడు. కరోనా సమయంలో లేడు.. వరదలు వచ్చినప్పుడు లేడు.. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు లేడు. ఇప్పుడు వచ్చి నాకు ఓట్లు కావాలమ్మ అంటున్నాడు. పాలేరులో టికెట్ ఇవ్వలేదు కాబట్టి ఖమ్మంలో టికెట్ ఇవ్వాలంటడు..సత్తుపల్లిలో ఓడిపోతే ఖమ్మం.. ఖమ్మంలో ఓడిపోతే పాలేరు.. పాలేరులో ఓడిపోతే మళ్ళీ ఖమ్మం వచ్చాడు.. మట్టి పనికయినా ఇంటోడి పోవాలంట.. ఒకసారి ఆలోచన చేయండి. అభివృద్ధి వైపు నిలబడండి. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మీ అజయన్నను గెలిపించాలని కోరారు.

# గువ్వలగూడెంలో బీఆర్ఎస్ ఖతం

## – సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపీటీసీ సహా 8 మంది వార్డు సభ్యులు కాంగ్రెస్లో చేరిక

## – కండువా కప్పి ఆహ్వానించిన పొంగులేటి ప్రసాద్ రెడ్డి



**నేలకొండపల్లి, నవంబర్ 18(మనం న్యూస్)::** గువ్వల గూడెం గ్రామంలో అధికార పార్టీ బీఆర్ఎస్ కు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఆ పార్టీ దాదాపు ఖతం అయ్యి0ది. పాలేరు కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భారీ మెజారిటీని కాంక్షిస్తూ .. శాఖమూరి రమేష్ ఆధ్వర్యంలో సర్పంచ్, ఎంపీటీసీ సహా పలువురు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ గూటికి చేరారు. శుక్రవారం రాత్రి గ్రామంలో జరిగిన నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో వీరందరికీ పార్టీ కండువాలు కప్పి ప్రసాద్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. గువ్వల గూడెం సర్పంచ్ వంగూరి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ వంగూరి ఉష, ఉప సర్పంచ్ కందూరి వెంకటేశ్వర్లు, ఆంధ్రాబ్యాంక్ డైరెక్టర్ రావెళ్ల కిషన్, బీఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు లిక్కి వీరబాబు, ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం, వార్డు సభ్యులు ఉప్పాల సీతారామమ్మ, అంగడాల లక్ష్మి, షేక్ ఖాసీం, భువనగిరి చంద్రకళ, పాలడుగు రామయ్య, నాగమణి, రమణ , తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్లో చేరారు. పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఇంత భారీ స్థాయిలో చేరడం శుభసూచకమని, మీ శీనన్న భారీ మెజారిటీ కళ్ళ ముందు కనబడుతో0దని ఆనందం వ్యక్తం చేశారు. నిరంకుశ పాలనలో అక్రమ కేసులతో ఇంతకాలం ఇబ్బంది పడ్డారని, శీనన్న వచ్చాక అండగా ఉంటామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్జ రమ్య, నాయకులు డీఎస్ఆర్, నెల్లూరి భద్రయ్య, బొందయ్య, మామిడి వెంకన్న, అంజని, నరసింహారావులు, బచ్చలరకూర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జగ్గారంలో పలు కుటుంబాలను పరామర్శించిన పాయం



**అశ్వాపురం, నవంబర్ 18 (మనం న్యూస్) :** అశ్వాపురం మండలం జగ్గారంగ్రామంలో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించిన సోడే వెంకటేశ్వర్లు భౌతికకాయాన్ని మాజీ ఎంఎల్ఏ, కాంగ్రెస్ పినపాక అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అదే గ్రామానికి చెందిన బండగొర్ల రాములు, వేముల లక్ష్మి, బట్ట కవిత, సున్నం అనసూర్య, బోయిన చిన్న, తెల్లంసిరి, మదిమెట్ల కోటేశ్వరరావు, ఆకునూరి వెంకటేశ్వర్లు, మీసాల కౌసల్య, సోడే రత్తమ్మ, సోడే రమాదేవి, సోడే తిరుపతమ్మ ,సోడే కాసులు,కొల్లిపక సరోజినీ ఇంకా పలు కుటుంబాలను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులు అడిగితెలుసుకొని వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య,సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

# డబ్బు, మద్యం ప్రభావాన్ని నియంత్రించాలి



**ఖమ్మం, నవంబర్ 18(మనం బ్యూరో) :** అధికారులు సమన్వయంతో ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రభావాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్, బ్యాంకర్లు, ఇన్ కం ట్యాక్స్ అధికారులతో ఎన్నికల్లో డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాల నియంత్రణకై చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంతర్రాష్ట్ర, అంతరజిల్లా చెక్ పోస్టులు ఏర్పాటుచేసి తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడానికి గోడౌన్లు, ఫంక్షన్ హాళ్లు, వేర్ హౌజుల్లో నిల్వలను ఉంచే అవకాశం ఉన్నందున తనిఖీలు చేపట్టాలన్నారు. సరిహద్దుల్లోని ఇతర రాష్ట్ర ప్రాంతాల్లో డబ్బు, ఇతరత్రా నిల్వలు చేసి, తరలించే ప్రయత్నం చేస్తారని, అప్రమత్తంగా ఉండి, ఇట్టివి జరగకుండా చూడాలని అన్నారు. బ్యాంకర్లు అనుమానాస్పద లావాదేవీల నివేదిక సమర్పించాలని, అట్టి నివేదికలో పెద్ద మొత్తంలో ఉన్న వాటిని పరిశీలించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టి టీములు సీజింగ్ లో ప్రోటోకాల్ పాటించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి ప్రసాద రావు, డిసిఓ విజయకుమారి, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేంద్ర రెడ్డి, ఏసిపిలు, బ్యాంకర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

## ఖమ్మం, పాలేరు అసెంబ్లీ ఎన్నికల సాధారణ పరిశీలకులు తుషార్ కాంత మహంతి

**ఖమ్మం, నవంబర్ 18(మనం బ్యూరో):** స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఖమ్మం, పాలేరు అసెంబ్లీ ఎన్నికల సాధారణ పరిశీలకులు తుషార్ కాంత మహంతి అన్నారు. శనివారం ఎన్నికల పరిశీలకులు, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, ఎన్నికల పోలీస్ పరిశీలకులు బ్రిజేష్ కుమార్ రాయ్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి లతో కలిసి స్వీప్ కార్యక్రమంలో భాగంగా లకారం ట్యాంక్ బండ్ లోని ఎన్టీఆర్ పార్క్ లో ఓటర్లకు ఓటుహక్కుపై చైతన్యం కల్గించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓటు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కని అన్నారు. ఓటు విలువైన ఆయుధమని, విలువైన ఓటును ప్రలోభాలకు గురై అమ్ముకోవద్దని, ఈ దిశగా చర్చ జరగాలని, కుటుంబీకులు, కాలనీల్లో అవగాహన కల్పించి, చైతన్యం తెచ్చే బాధ్యత యువతపై ఉందని అన్నారు. ప్రజల చేత, ప్రజల కొరకు పనిచేసే ప్రజా ప్రభుత్వమే ప్రజాస్వామ్యమని ఆయన తెలిపారు. ఓటు హక్కు విషయంలో దేశంలోని ప్రతి ఒక్కరు సమానమని, అందరికి ఒకే ఓటు ఉంటుందని, అందరికి సమాన స్వేచ్ఛ, హక్కులు రాజ్యాంగం ప్రకారం వుంటాయని ఆయన అన్నారు. ఓటర్ జాబితాలో పేరు ఉండి, ఎపిక్ కార్డు రానివారు, వారి గుర్తింపు ధ్రువీకరణ చూపి ఓటు వేయవచ్చన్నారు. ఎన్నికల్లో ధన, ప్రలోభాల ప్రభావం లేకుండా, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణలో యువత పాలుపంచుకోవాలన్నారు. ఎన్నికల్లో ధన, ప్రలోభాలు ఏవైనా దృష్టికి వస్తే సి విజిల్ యాప్ ద్వారా అధికారుల దృష్టికి తేవాలన్నారు. సి విజిల్ యాప్ ద్వారా చేసే ఫిర్యాదులో ఫిర్యాదుదారు ఫోన్ నెంబర్, వివరాలు లేకుండా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఫిర్యాదుకు 20 నిమిషాల్లో అధికారులు చేరుకొని చర్యలు తీసుకుంటారని, 100 నిమిషాల్లో చర్యలు చేపట్టకపోతే, ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేరుకుంటుందని, సి విజిల్ యాప్ ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదుకు అధికారులు జవాబుదారీతనం వహిస్తారని ఆయన అన్నారు. డబ్బు, బహుమతులు, మద్యం పంపిణీ, అనుమతి లేకుండా ప్రయివేటు ఆస్తులపై పోస్టర్లు, ప్రచారం, ఓటర్లకు బెదిరింపులు, రాత్రి 10 తర్వాత ప్రచారం తదితర వాటిపై సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. యువత ఓటు తప్పనిసరిగా వేయాలని, ఓటు వేసే సామాజిక బాధ్యతను ఎప్పటికి మరువకూడదని వారు అన్నారు. పార్క్ లో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ లో ఫోటోలు దిగారు, స్వీప్ సంతకాల సేకరణ లో భాగంగా సంతకాలు చేశారు. ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన ఓటరు అవగాహన సంబంధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో స్వీప్ జిల్లా నోడల్ అధికారి కె. శ్రీరామ్, అదనపు డిసిపి ప్రసాదరావు, ఏసిపిలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.